


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 29 అక్టోబర్ 2025 14 పేజీలు


# కీచక అటెండర్..

# వికృత చేష్టలు



- కురిక్యాల పాఠశాలలో బాలికలపై లైంగిక వేధింపులు
- ఏడాదిగా కొనసాగుతున్న తంతు
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన..
- బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- అటెండర్ సస్పెండ్..కేసు నమోదు..అరెస్ట్...
- ప్రధానోపాధ్యాయురాలి సస్పెండ్... ఉపాధ్యాయులకు మెమోలు జారీ





సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైనర్ విద్యార్థినులను లైంగికంగా వేధించిన ఘటన కలకలం రేపింది.ఆ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ ఎండి. యాకూబ్ పాషా (30) విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, ఫోటోలు మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదులు రావడంతో జిల్లా అధికారులు తక్షణ విచారణ చేపట్టారు. 2లో

### మావోయిస్టు పార్టీకి బిగ్ షాక్..

## లొంగిపోయిన మరో ఇద్దరు అగ్రనేతలు..

- కేంద్ర కమిటీలో సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ డిజిపి ముందు లొంగుబాటు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

మావోయిస్టు పార్టీకి మరో పెద్ద ఎదురు దెబ్బ తాకింది. పార్టీలో అగ్ర నేతలు లొంగుబాట పెట్టారు.. ఒకరి తరువాత ఒకరు.. మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో వరుస ఎన్కౌంటర్‌లు, లొంగుబాటులతో మావోయిస్టు పార్టీ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఇటీవల మావోయిస్టు (మిగతా 2లో)





### కొనుగోలు కేంద్రాల్లో హమాలీల

## కొరత లేకుండా చూసుకోవాలి

- బ్యాంకు గ్యారంటీలు అందించాలి
- గడువులోగా సీఎంఆర్ ఇవ్వాలి
- వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి
- ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రైస్, జిన్నింగ్ మిల్లర్లు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

సూర్య రాజన్న సిరిసిల్ల.

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాలను ట్యాగ్ చేసిన మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఖరీఫ్ సీజన్ ధాన్యం, పత్తి, మొక్కజొన్న తదితర పంట ఉత్ప త్తుల కొనుగోలు ఇతర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, జిన్నింగ్ మిల్లర్లు వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత (మిగతా 8లో)



# కీచక అటెండర్... వికృత చేష్టలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గంగాధర మండలంలోని కురిక్యాల గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేది 27 అక్టోబర్ సాయంత్రం 5 గంటలకు గంగాధర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, పోక్సో, ఐటి, బిఎన్ఎస్ చట్టాల కఠిన సెక్షన్లలో కేసు నమోదు చేశారు. విచారణలో అభియోగాలు నిజమని తేలడంతో, నిందితుడిని తేది 28 అక్టోబర్ ఉదయం రేకుర్తి చౌరస్తా వద్ద పోలీసులు అదుపులోకి తీసుకుని, కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. జిల్లా చైల్డ్, మహిళా సంక్షేమ అధికారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, మండల విద్యాధికారి, ఎంపీడీవో తదితర అధికారులు పాఠశాలను సందర్శించి, బాధిత విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించారు. విచారణ అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమలని కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలిక సస్పెన్షన్‌లో ఉంచారు. ఏసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ "మైనర్ బాలికలపై వేధింపులు, లైంగిక దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవు. పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులు లేదా ఉద్యోగస్త మహిళలు ఇలాంటి వేధింపులు ఎదురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయాలి. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి," అని హెచ్చరించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సీరియస్‌గా స్పందించి, మరికొందరిపై కూడా విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

**- ప్రతిపక్షాల ఆందోళన**

కీచక అటెండర్ చేసిన అకృత్యాలు వెలుగులోకి రావడంతో బాద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి, బిఆరెస్, కుల సంఘాలు గంగాధర మధురనగర్ ఎక్స్ రోడ్డు లో జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా, నిరసన తెలిపారు.

**- జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు సస్పెన్షన్**

గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ ఎండి. యాకుబ్ పాషా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో సంఘటనను ఉన్నతాధికారులకు నివేదించడం, వాస్తవాలు దాచడం, నిర్లక్ష్యం కారణంగా జడ్పీహెచ్ఎస్ కురిక్యాల గ్రేడ్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముగ్గురు సభ్యుల అధికారుల బృందాన్ని విచారణకు ఆదేశించారు. విచారించిన బృందం తమ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. ప్రధానోపాధ్యాయురాలు కమల జరిగిన సంఘటనను దాచి పెట్టాల్సిందిగా పాఠశాల సిబ్బందిని బెదిరించారని, విద్యార్థుల భద్రతను ఆమె విస్మరించారని, జరిగిన సంఘటనను ఉన్నతాధికారులకు తెలియజేయకుండా వాస్తవాలు దాచారని విచారణ కమిటీ తమ నివేదికలో వెల్లడించింది. దీంతో కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అమలులో ఉన్నంత కాలంప్రధానోపాధ్యాయురాలు కమల ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళరాదని ఆదేశించారు. ఈ ఘటనలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా ఇదివరకే సస్పెన్షన్ అయిన విషయం తెలిసిందే.

**బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు**

**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



కరీంనగర్ జిల్లాలో విద్యార్థులపై లైంగిక వేధింపుల కేసులో సంబంధిత పాఠశాల హెడ్‌మాస్టర్‌ను సస్పెండ్ చేశారని.. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గత ఐదు రోజులుగా లోతైన విచారణ జరిపి నివేదిక సమర్పించినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లో మంగళవారం ఆయన మాటాడుతూ అటెండర్ యాకూబ్ పాషాపై ఇప్పటికే పోక్సో కేసు నమోదు కాగా, హెచ్ఎం మరియు ఇతర సిబ్బంది పాత్రపైనా విచారణ కొనసాగుతోందన్నారు. "వారి పాత్ర తేలితే వారిపైనా పోక్సో కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించాం" అని తెలిపారు."

**బాధ్యులైన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు...**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనలో ఉపాధ్యాయులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ తో ఫోన్లో మాట్లాడి పాఠశాలలో ఉపాధ్యాయులందరిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులను వేధించిన అటెండర్ యాకూబ్ పాషా విధుల నుండి పూర్తిగా తొలగించాలని సూచించారు. ఎమ్మెల్యే సూచన మేరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ మెమోలు జారీ చేసినట్లు, ప్రతి ఉపాధ్యాయుని పాఠశాల నుంచి బదిలీ చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## మావోయిస్టు పార్టీకి బిగ్ షాక్..

# లొంగిపోయిన మరో ఇద్దరు అగ్రనేతలు..



*(మొదటి పేజి తరువాయి)*

అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయారు. మరో అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న సైతం 200 మందితో కలిసి లొంగిపోయారు. ఇప్పుడు అదే బాటలో మరో ఇద్దరు కీలక నేతలు కేంద్ర కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్న పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న (64) , రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ (55) లు మంగళవారం తెలంగాణ డిజిపి ముందు లొంగిపోయారు. వీరిలో ప్రసాద్ రావుపై 25 లక్షలు, బండి ప్రకాష్‌పై 20 లక్షల రివార్డు ఉంది. ఒకవైపు ఆపరేషన్ కగార్‌తో ఎంతోమంది మావోయిస్టులను కోల్పోతుండడం, మరోవైపు అనారోగ్య పరిస్థితులతో లొంగిపోయినట్లు వారు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో జనజీవన స్రవంతిలోకి వస్తున్నామని అన్నారు. అయితే ఇది లొంగుబాటు కాదు అని రాబోయే రోజుల్లో ప్రజల కోసమే వస్తున్నామని స్పష్టం చేశారు.

**- 45 ఏళ్లుగా పార్టీలోనే చంద్రన్న..**

రాడికల్ స్టూడెంట్ యూనియన్ లో చేరి ఉద్యమం వైపు అడుగులు వేసిన పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న అలియాస్ సోమన్న అలియాస్ శంకరన్న 45 ఏళ్లుగా పార్టీలో పలు కీలక పదవిలో పనిచేశారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి శ్రీనివాసరావు వరలక్ష్మి దంపతుల కు నలుగురు సంతానం. అశోక్ రావు, అంజలీదేవి, ప్రసాద్ రావు, తిరుపతిరావు. వీరిలో ప్రసాద్ రావు 1978లో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశారు. 1979 సంవత్సరంలో పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతుండగా అప్పట్లో రాడికల్ స్టూడెంట్ యూనియన్ లో పనిచేస్తున్న దగ్గు రాజలింగంతో పరిచయం ఏర్పడగా ఆయన ద్వారా సిపిఐ (ఏం ఎల్) సిద్ధాంతాల వైపు ప్రభావితమై రాడికల్ స్టూడెంట్ యూనియన్ లో చేరాడు. 1980లో మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జి కి కొరియర్ గా పనిచేశాడు. ఇదే సంవత్సరంలో మల్ల రాజిరెడ్డి అలియాస్ లచ్చన్న అలియాస్ సంగ్రామ్ నాయకత్వంలో దండకారణ్య ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సాయుధ దళంలో చేరగా జూలైలో బీజాపూర్ జిల్లాలోని భూపాలపట్నం పోలీసులు అరెస్టు చేసి జగదల్పూర్ జైలుకి పంపించారు. డిసెంబర్ నెలలో తిరిగి వచ్చిన అనంతరం ఆదిలాబాద్ జిల్లాలోని సిపిఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ ఆసిఫాబాద్ దళ సభ్యుడిగా పనిచేశారు. 1983లో సిర్పూర్ దళం ఇన్చార్జిగా, 1987 లో సిర్పూర్, చెన్నూరు డివిజనల్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. 1992లో డివిజనల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొంది అదిలాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శిగా నియమింపబడ్డారు. 1995లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 2006లో ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శిగా 2007లో నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. 2008లో కేంద్ర కమిటీ సభ్యుడిగా 2017 వరకు నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. 2021 జూన్ లో యాప నారాయణ అలియాస్ భూషణ్ సెంట్రల్ కమిటీ సభ్యుడు మరణించిన తర్వాత చంద్రన్న మరోసారి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2024 నుండి కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారు. 17 సంవత్సరాలకు పైగా సిపిఐ మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడుగా బాధ్యతలు నిర్వహించారు. 2025 అక్టోబర్ 21న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్న సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులు జన జీవన స్రవంతిలోకి రావాలని ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం రోజున తెలంగాణ డిజిపి శశిధర్ రెడ్డి ముందు లొంగిపోయారు.



**- ప్రభాత్ కు పార్టీలో ప్రత్యేక గుర్తింపు..**

తెలంగాణ రాష్ట్ర కమిటీ లో అత్యంత కీలకంగా వ్యవహరించిన బండి ప్రకాష్ అలియాస్ ప్రభాస్ అలియాస్ బిపి అలియాస్ బండి దాదా అలియాస్ క్రాంతి అలియాస్ ప్రభాకర్ కు పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన బండి రామారావు అమృతమ్మ దంపతుల కుమారుడు ప్రకాష్. 1983లో మందమర్రిలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ ఏడవ తరగతి వరకు చదివి అనంతరం చదువు మానేసి రాడికల్ యూత్ లీగ్ లో చురుగా కార్యకలాపాలు నిర్వహించారు. 1984లో సెంట్రల్ కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు నాయకత్వంలో సాయుధ దళం లో చేరారు. సిపిఐ నాయకుడు వీటి అబ్రహం హత్యలో పాల్గొనగా 1985 జనవరి 5న వరంగల్ సెంట్రల్ జైలులో రిమైండ్ లో ఉండగా 1988 జూన్ లో అదిలాబాద్ సబ్ జైలుకు బదిలీ కావడంతో అక్కడ హుస్సేన్, నల్లా ఆదిరెడ్డి ముంజల రత్నయ్య గౌడ్ ల తో కలిసి ఆయుధాలతో పాటు జైలు నుండి తప్పించుకున్నారు. తిరిగి 1989లో పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో సిద్ధాంతపరమైన వ్యక్తిగత విభేదాలు రావడంతో సాయుధ దళాన్ని వదిలిపెట్టి హైదరాబాద్లోని మల్కాజ్గిరి లో సుతారి మేస్త్రి గా పనిచేశారు. 1992 జూలైలో అబ్రహం హత్య కేసులో అరెస్టు కాగా కోర్టు జీవిత ఖైదు విధించింది. అనంతరం 2004 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జైలు నుండి విడుదల కాగా తిరిగి దళంలో చేరారు. అప్పుడు జరిగిన శాంతి చర్చల సమయంలో నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ తరపున చర్చల నిర్వహణ కమిటీ సభ్యుడిగా నియమింపబడ్డారు. 2005లో శాంతి చర్చలు విఫలమైన తర్వాత మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లి 2007 వరకు దళంలో చురుకుగా కార్యకలాపాలు నిర్వహించారు. 2008 నుండి 2011 వరకు చర్ల శబరి ఏరియా కమిటీ ఇన్చార్జిగా 2012లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఆదిలాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొంది 2014 వరకు బాధ్యతలు నిర్వహించారు. 2015లో ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో సింగరేణి కోల్డ్ బెల్ట్ కమిటీ ఇన్చార్జిగా, ప్రజా విముక్తి పత్రిక సంపాదకుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. నేటి వరకు కూడా సింగరేణి కోల్డ్ బెల్ట్ కమిటీ ఇన్చార్జిగా తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రెస్ మీట్ ఇన్చార్జిగా కొనసాగుతూ ప్రభాత్ పేరుతో పలు పత్రిక ప్రకటనలను విడుదల చేసేవారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 29 అక్టోబర్ 2025 3


# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**- వర్షాల నేపథ్యంలో వరి కోతలు రైతులు తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలి**

**- సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ముష్టిపల్లిలో మెప్మా కొనుగోలు కేంద్రం తనిఖీ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

జిల్లాలోని పంట ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో ముష్టిపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో



తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వర్షాల నేపథ్యంలో ఇంకా వరి కోతలు మొదలు పెట్టని రైతులు రెండు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలి

**- బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి - ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఇంఛార్జి కలెక్టర్**

**- సదరం శిబిరం పరిశీలన**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

వైద్యులు రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలని ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం సందర్శించారు.ముందుగా దవాఖానలోని మెటర్నిటీ, ఆస్తమాలజీ, ఎమర్జెన్సీ వార్డులు, రక్త పరీక్షల ల్యాబ్ ను పరిశీలించారు. వైద్య సేవలు పొందుతున్న వారితో మాట్లాడి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు. రోగులకు మెరుగైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు.



**- సదరం శిబిరం పరిశీలన**

దవాఖానలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్థోకి సంబంధించిన సదరం శిబిరం నిర్వహిస్తుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. సదరం రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, వివరాల నమోదు, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడి సౌకర్యాల తీరును ఆరా తీశారు. మొత్తం 50 మందికి ఆర్థోకి సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని ఇంఛార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు.సదరం శిబిరానికి రావడానికి మీరు ఎప్పుడు స్లాట్ బుక్ చేసుకున్నారు? ఈరోజు శిబిరానికి రావాలని మా సిబ్బంది మీకు ఫోన్ చేశారా లేదా అని ఆరా తీశారు.శిబిరం నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారుశిబిరానికి వచ్చే వారి కోసం గదిలో మౌలిక వసతులు కల్పించాలని, ఫర్నిచర్ ఇతర ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్, డీఆర్డీఓ శేషాద్రి, వైద్యులు సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**- పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం**

**- పాల్గొన్న పోలీసు అధికారులు ప్రజలు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**





రక్తదానం ఆపదలో ఉన్న వారిని ఆదుకొనే ప్రాణదానంతో సమానమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి,స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్వచ్ఛందంగా యువత ,ప్రజలు, ఆటో డ్రైవర్లు,పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 460 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమన్నారు.విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లో సైతం ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.రక్తదానం అత్యవసర సమయంలో,ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి,తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్, నటేష్, ఆర్.ఐలు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్ఐలు, డాక్టర్ సంధ్యారాణి, కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గుర్లరవి,పెండ్యాల కేశవరెడ్డి, బుస్స ఆంజనేయులు, శివ ప్రసాద్, కరీంనగర్, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





## సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రంలో ప్రయాణికులకు సౌకర్యంగా వుండే స్థలంలో సులభ్ కాంప్లెక్స్ వెంటనే ఏర్పాటు చేయాలని సామాజిక ఉద్యమకారుడు, ఏమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నూతన మూత్రశాలలు నిర్మించే స్థలం సరైందికాదన్నారు. వ్యాపారాలకు సంబందించిన దుకాణాలు, మహనీయుల విగ్రహాలు ఉన్నాయని,బస్టాండ్ కూడలి మధ్యలో మూత్రశాలలు నిర్మాణం చేపడితే ఉపయోగంకంటే ఇబ్బందులే ఎక్కువ ఉంటాయన్నారు.వివిధ గ్రామాల నుండి వచ్చి పోయే ప్రయాణికులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతారని అన్నారు,ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ప్రక్కన లేదా వెనుక భాగంలో నిర్మాణం చేపట్టి విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయాణికులకు సౌకర్యం లేకుండా నిర్మాణం చేపడితే పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.

## మొంథా తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దార్ పుష్పలత**

**సూర్య, రుద్రంగి**



మండల రైతులు,ప్రజలు "మొంథా" తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ పుష్పలత సూచించారు. రానున్న రెండు రోజుల పాటు తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు ఉన్నందున రైతులు జాగ్రత్త పాటించాలన్నారు. వాతావరణ కేంద్ర సూచనల మేరకు రెండు రోజులలో (28, 29 తేదీలలో) భారీ వర్షాల నేపథ్యంలో వరి కోయని రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. వరి కోతలు కోసిన వారు కొనుగోలు కేంద్రాలలో వరికుప్పలు తడవకుండా, రంగు మారకుండా కుప్పలపైన, క్రింద టార్పాలిన్ కవర్లు కప్పలన్నారు. చుట్టూ నీరు నిలవకుండా కందకాలుగాని, దాన్యపు తాళ్ళు (ఉనుక) కుప్పల చుట్టూ ఉంచుకోవాలని, పల్లపు ప్రాంతాలలో గల ధాన్యపు కుప్పల ను ఎత్తుప్రాంతాలకు తరలించుకోవాలి అన్నారు. తుఫాను ప్రభావం ముగిసే వరకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## గౌడ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా పులి లక్ష్మిపతి గౌడ్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మాజీ జడ్ పిటిసి పులి లక్ష్మిపతి గౌడ్ గౌడ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ తన నివాసంలో నియమక పత్రం అందజేశారు.మరోవైపు జిల్లా ఉపాధ్యక్షులుగా గన్నగోని ధర్మగౌడ్, అధికార ప్రతినిధులుగా కోల నారాయణ గౌడ్, బోయినిపల్లి గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా బొంగోని అశోక్ గౌడ్‌లను నియమిస్తూ కూడా జిల్లా అధ్యక్షులు చిదుకు గోవర్ధన్ గౌడ్ నిర్ణయం తీసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గౌడ సామాజిక వర్గం ఐక్యత కోసం, గౌడ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నందుకు వీరి సేవలను గుర్తించి నియామకాన్ని చేపట్టడం జరుగిందని ఆయన అన్నారు. రానున్న కాలంలో గౌడల సంక్షేమం కోసం, గౌడ సంఘ భవన నిర్మాణం, సంఘ బలోపేతంకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్, జిల్లా కోశాధికారి మషణం తిరుపతి గౌడ్‌లు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్పి ఆకాష్ మాట్లాడు తూ..280 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించి వారికి తగిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి ఆకాష్,ఏఎన్ఎం సుజాత,ఆశా వర్కర్ సువర్ణ పాల్గొన్నారు.

# అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

## - విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అక్టోబర్ 31 న సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని పురస్కరించుకొని ప్రతి అక్టోబర్ చివరి వారంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంలో మంగళవారం రోజున జగిత్యాల జిల్లా అధికారుల సమీకృత సముదాయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సమీక్షా సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధ్యక్షత వహించి జిల్లా అధికారుల సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. మన పనిలో నైతిక విలువలను పాటిస్తూ నిజాయితీకి ప్రాధాన్యమిస్తూ అప్రమత్తంగా ఉంటూ మన ప్రజాస్వామ్యాన్ని బలపరచాలని కోరారు. మనందరం అవినీతికి వ్యతిరేకంగా పోరారని, కలిసి పని చేయాలని ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.వో బోనగిరి నరేష్, బి.సి సంక్షేమ శాఖ అధికారిణి జి. సునీత, విజిలెన్స్ సి.ఐ ప్రశాంత్ రావు, డిప్యూటీ ఇంజనీర్ విజయ్ శేఖర్, ఏఈఈ సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హకీమ్, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు చట్టలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

**- ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




పోలీస్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా పెంపోందించుకోవాలని జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు బోయినపెల్లి శ్రీధర్ రావు అన్నారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం జగిత్యాల జిల్లా టీం జగిత్యాలలో సూర్య గ్లోబల్ హైస్కూల్ లో పోలీసు యొక్క చట్టాలు, సైబరు నేరాలను అరికట్టే విధానం గాంజా నిర్మూలన తదితర వాటిపై పాటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లాడుతూ పిల్లలు ఉన్నతమైన చదువులు చదువుకొని అమ్మ, నాన్నకు మంచి పేరు తేవాలని అఖంక్షించారు. సంఘ విద్రోహ శక్తుల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణ కోసం షీ టీం ఏ విధంగా పనిచేస్తోందో పోలీస్ కళాజాత బృందం వివరించారు. అలాగే విధినిర్వహణలో ఉన్న పోలీసు జవాన్లు వీర మరణం పొందిన ఔన్నత్యంపై పాటలు పాడి చైతన్య పరిచారు. పోలీస్ కళాబృందం సభ్యులు గడ్డం రమేష్,బీర్ పూర్, సూర్య గ్లోబల్ హై స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యంను ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలి

**- జగిత్యాల జిల్లా బిజెపి కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ డిమాండ్**

**సూర్య కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యం పంటలను ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా బిజెపి కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోరుట్లలో మంగళ వారం విలేకరులతో కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా జరిగిన పంటల నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగు నష్టపరిహారం అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న, వరి ధాన్యం పంటలు అకాల వర్షాల కారణంగా తడిసి పోవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాల వర్షాల కారణంగా తడిసిన మొక్కజొన్న,వరి ధాన్యం పంటలను ఎలాంటి ఆంక్షలు విధించకుండా భేషరతుగా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బిజెపి జగిత్యాల జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు తులసి కృష్ణ, బెక్కం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల డిసిసి అధ్యక్షా పదవి మున్నూరు కాపులకు ఇవ్వాలి

**- ముకాస రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య**

**సూర్య-కథలాపూర్**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షా పదవి మున్నూరు కాపులకు ఇవ్వాలని మంగళవారం ముకాస రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను హైదారాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో విడుదల చేయడం అభినందనీయంమని,జిల్లా అధ్యక్షా పదవిలో కూడా బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ మున్నూరు కాపులకు జిల్లా అధ్యక్షా పదవిలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణకు జిల్లా అధ్యక్షా పదవి అవకాశం ఇవ్వాలని, విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ పని చేస్తు ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు,మండల యూత్ అధ్యక్షుడుగా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా రెండు పర్యాయలుగా,ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా,డిసిసి సభ్యులుగా పార్టీలో వివిధ హెూదాల్లో పని చేసి పార్టీ కోసం ఆయనపై పలు పోలీస్ కేసులు నమోదయ్యాయని, పార్టీ అభివృద్ధి కోసం పరితపించిన ఆయనకు జిల్లా అధ్యక్షా పదవి ఇవ్వాల ని కోరామని తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంగానికి చెంది న నాయకులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి**

**సూర్య,రాయికల్**




వరి ధాన్యంకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ రాయికల్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి అన్నారు. మండలంలోని రామాజీపేట్,మూటపెల్లి,కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరక్టర్లు బేతి లక్ష్మి, మండల వసంత,బోడ భూమ రాజం,గుండ నరేష్,నాయకులు వాసరి రవి,బెజ్జంకి మోహన్,హరీష్ రావు, ఆకుల మహేష్,బి.రాజశేఖర్,మందుల శ్రీనివాస్,వెంకటరెడ్డి,రాజేందర్,బతిని రాజేశం, నర్సయ్య, చింతలపల్లి గంగారెడ్డి, మందుల నరేష్, గంగారెడ్డి, సంఘ సి.ఈ. ఓ.ఎలిగేటి రవికుమార్, సెంటర్ ఇంచార్జి సురేష్,పల్లికొండ మహేష్,కళ్యాణ్, రైతులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద తొలగించాలి...

**- మున్సిపల్ కమిషనర్‌కు వినతి**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంతో పాటు బంటుపేట కాలనీలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని. కుక్కల బెడద వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని. కుక్కలను పట్టుకోవాలని బంటుపేట కాలనీలవాసులు, బాధితులు, మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. కాలనీలో పాఠశాల విద్యార్థులపై కుక్కలు దాడికి పాల్పడుతున్నాయని, అదేవిధంగా ఇంటిలోకి చొరబడి నానా హంగామా సృష్టిస్తున్నాయని ఇది వరకు ఇద్దరిని గాయపరిచాయని,కాలనీలో బోలుమల్ల మురళి అనే వ్యక్తి కుక్కలను పెంచుతూ రోడ్డుపై వదిలేస్తున్నాడని వాటి బెడద తొలగించాలని వినతి పత్రంలో కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటుపేట మాల సంఘం సభ్యులు బిట్లుగు కార్తీక్, బోలుమల్ల లక్ష్మీరాజం, గుమ్మడి విక్రమ్, కారం నరేష్, కారం శివ, కారం కిషోర్, బర్ల లక్ష్మి,బర్ల సంజయ్,బోడ అశోక్,కారం అరుణ్,కారం రాజయ్య పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలకై ప్రతిజ్ఞ

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మాదకద్రవ్యాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అధ్యాపకులు, విద్యార్థులు మాదకద్రవ ద్రవ్యాల నిర్మలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల నిర్మలనలో ముందుండి దేశాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ డా. పి. తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.భాస్కర్,1098 సూపర్ వైజర్ ఎన్. అశోక్, ఐసీడిసి సూపర్ వైజర్ ఉమ, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గల్ఫ్ సింగర్‌ను సత్కరించిన మాజీ మంత్రి

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు, సింగర్ బత్తిని రాజా గౌడ్ మంగళవారం నాడు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్వతహాగా గల్ఫ్ కార్మికుడు, సింగర్, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్‌కు యూఏఈ అధ్యక్షుడిగా ఉన్నారు. గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం తన వంతు బాధ్యతగా అక్కడి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్న బత్తిని రాజా గౌడ్ ఇటీవల దుబాయ్ వేదికగా మా గల్ఫ్ సంస్థ నిర్వహించిన కార్మిక గీతాలపన అనే కార్యక్రమంలో పాల్గొని కార్మికుల కష్టాలపై గీతాన్ని ఆలపించగా రాజ గౌడుకు థర్డ్ సింగర్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ప్రముఖ సినీ గాయకుడు ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా రాజ గౌడ్ స్వీకరించారు. ఇటీవల స్వగ్రామానికి వచ్చిన రాజ గౌడ్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో కలిసి తనకు దక్కిన అవార్డు గురించి వివరించగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి రాజ గౌడ్‌ను సన్మానించి సత్కరించారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య కోరుట్ల రూరల్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిన్నమేట్‌పల్లి, మోహన్‌రావుపేట గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు, బండి భూమయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, శ్రీ బోలిశెట్టి రాజేంధర్ డైరెక్టర్లు, రైతులు, గ్రామ ప్రజలు సిఈఓ, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 29 అక్టోబర్ 2025 5


# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు శాపం

- గుండేటి ఐలయ్య

- భూమి రికార్డుల్లో నిర్లక్ష్యం - రెవెన్యూ శాఖపై విమర్శలు

- రైతుల భరోసా, పంట రుణాలను అడ్డుకుంటున్న ఆన్‌లైన్ లోపాలు

**సూర్య, ఓదెల**

ఓదెల మండల కార్యాలయంలో పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ దిరాజ్ కుమార్ కు రైతుల తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల భూమి వివరాల ఆన్లైన్ నమోదు సమయంలో జరిగిన అనేక తప్పిదాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఫలితంగా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ చెప్పులు అరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆన్లైన్ వెబ్‌సైట్ లో సవరణలకు ఆప్షన్ లేకపోవడం వల్ల, తప్పుగా నమోదు అయిన వ్యక్తిని తహసీల్దార్ కార్యాలయంలో సంతకం చేయమని రెవెన్యూ అధికారుల ఆదేశాలు రావడం, రైతులకి మరింత భారమని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు సరిగా నమోదు కాకపోవడం వలన నకిలీ పట్టాదారులు పుట్టి అసలైన యజమానులతో వాగ్వాదాలు, వివాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ సంఘటనలు తరచూ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. భూములు కోల్పోయిన బాధిత పట్టాదారులు రైతు భరోసా, పంట రుణాలు, పంట అమ్మకాలు వంటి హక్కుల నుండి వంచితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ పట్టాలకు సృష్టి చెబుతూ బాధిత రైతులకు న్యాయం చేయాలని, నకిలీ పట్టాదారుల పేర్లు రద్దు చేసి అసలైన యజమానుల హక్కులు పునరుద్ధరించాలన్నారు. ఈ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. రైతుల హక్కుల రక్షణలో రెవెన్యూ అధికారులు కర్తవ్యనిష్ఠతో వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కామని శ్రీనివాస్, తూడి మధునయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల శాంతిభద్రతలే పోలీసుల కర్తవ్యం

- పోలీస్ అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

- డీసీపీ కరుణాకర్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



ప్రజల శాంతిభద్రతలే పోలీసుల కర్తవ్యమని, ప్రజల రక్షణ కోసం కర్తవ్యా దీక్షతో ప్రాణత్యాగాలు చేసిన యోధుల సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని డీసీపీ కరుణాకర్ అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సందర్భంగా ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై బేగంపేట బేగంపేట ఎక్స్ రోడ్డు వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ కరుణాకర్‌తో పాటు ఏసిపిలు కృష్ణ, రమేష్ లు మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రతినిత్యం ప్రజల రక్షణ కోసం కర్తవ్య దీక్షతో ప్రాణ త్యాగాలు చేసిన యోధుల సేవలు ఎంతో పూర్తిదాయకమన్నారు. ప్రజలు పండుగలు జరుపుకుంటున్న సమయంలో పోలీసులు తమ విధుల్లో నిమగ్నమై ప్రజల భద్రత కోసం పనిచేస్తారన్నారు. అవసరమైతే ప్రాణాలను సైతం విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసైనా ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తారన్నారు. పోలీసుల త్యాగాల ఫలితంగానే ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. అక్టోబర్ 31 వరకు పోలీసుల స్మారకంగా నివాళులర్పిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించి అమరుల త్యాగాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కరుణాకర్, ఏసీపీలు కృష్ణ ,రమేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు వెంకటేష్, సనత్ రెడ్డి, మధుకర్, రమేష్ గౌడ్, ఏఎస్ఐ నీలిమ, హెడ్ కానిస్టేబుల్ ఆనందం, కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నామలై యూనివర్సిటీ నుండి సంపత్ కుమార్‌కు డాక్టరేట్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చిలారపు సంపత్ కుమార్‌కు అన్నమలై యూనివర్సిటీ నుండి (పీహెచ్డీ) డాక్టరేట్ పొందారు. యాంటీ డయాబెటిక్ యాక్టివిటీస్ ఆఫ్ ఐసో లేటెడ్ ఫ్రాక్షన్ ఆఫ్ శాం ఇండియన్ మెడిసిన్ ప్లాంట్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్యం, స్నేహితులు డా.మాటేటి అశోక్‌లు అభినందించారు.

## రూ.6.33 లక్షల విద్యుత్ బకాయిలు

- పోస్ట్ ఆఫీస్‌కు విద్యుత్ నిలిపివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీ పోస్ట్ ఆఫీస్‌కు విద్యుత్ నిలిపివేశారు. కాలనీలోని సింగరేణి సంస్థకు చెందిన సిటూ-53 క్వార్టర్ ను పోస్ట్ ఆఫీస్ కు, సిటూ-54 క్వార్టర్ ను పోస్ట్ మాస్టర్ కు ఇంటి కొరకు కేటాయించారు. ప్రతి నెల చెల్లించవలసిన ఇంటి అద్దె చెల్లించడం లేదు. పోస్ట్ ఆఫీస్ సిటూ-53 క్వార్టర్ పై రూ.2.65 లక్షలు, సిటూ-54 క్వార్టర్ పై రూ.3.68 లక్షల అద్దె కలుపుకుని మొత్తం రూ.6.33 లక్షల బకాయి ఉన్నట్లు తెలిసింది. దీంతో విద్యుత్ తొలగించారు. విద్యుత్ లేకపోవడంతో పోస్ట్ ఆఫీస్ సేవలు నిలిచిపోయాయి. వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ పునరుద్ధరించాలని బీజేపీ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ కోరారు.

## అడ్రియాలకు భారీ యంత్రం రోడ్ హెడ్డర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలోకి భారీ యంత్రం రోడ్ హెడ్డర్ చేరింది. గనిలో మూడో సీమ్‌లో ట్రంక్ రోడ్ డ్రైవేజ్ కొరకు హైదరాబాద్ కి చెందిన వెన్సర్ కంపెనీ ఈ యంత్రాన్ని ఇక్కడికి తరలించింది. గని ఆవరణలో ఈ యంత్రానికి పూజలు నిర్వహించారు. త్వరలో ఈ యంత్రాన్ని గనిలోకి దించనున్నారు.

## పునర్జీవన పంట ఉత్పత్తిపై శిక్షణ కార్యక్రమం



ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో నవ క్రాంతి ఎఫ్ పి సి ఎల్ ఆధ్వర్యంలో ఆర్ ఏ ప్రాజెక్ట్‌లో భాగంగా మంగళవారం రైతులకు శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావే శంలో నవ క్రాంతి సంస్థ ప్రతినిధి ఎస్.రాజశేఖర్ రైతులతో మాట్లాడుతూ పునర్జీవన పంట ఉత్పత్తిపై ముఖ్యమైన అంశాలను వివరించారు. శిక్షణ కార్యక్రమంలో రైతులకు కవర్-క్రాపింగ్, సంరక్షణ పద్ధతులు, పంట మార్పిడి, బహు పంటలు, అంతర పంటలు, శాశ్వత పంటలు, సహజ ఎరువులు, రసాయన ఎరువుల తగ్గింపు, సహజ పంట రక్షణ, క్రిమిసంహారక రసాయనాల తగ్గింపు, నీటి వినియోగ సామర్థ్యపు చర్యలు, మట్టి నిర్వహణ గురించి విపులంగా వివరించారు. శిక్షణ కార్యక్రమం అనంతరం రైతులకు వేప నూనె, పిపిఈ కిట్లు, పి ఎస్ బి లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో నవ క్రాంతి సంస్థ సిబ్బంది ఎస్ రాజశేఖర్, మధుకర్, రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సహకారంతో తుమ్మల తొలగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి రాంనగర్ ప్రధాన రహదారిలో మంగళవారం తుమ్మలను తొలగించారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఈ తుమ్మల తొలగింపు జరిగింది. భారీగా తుమ్మల పెరిగాయని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఫ్రంట్ బ్లేడు ట్రాక్టర్ ద్వారా వాటిని తొలగించారు.

## పత్తి సాగులో విత్తన ఎంపిక కీలకం

- క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పత్తి పంట సాగులో విత్తన ఎంపిక కీలకమని రాశి సీడ్స్ తెలంగాణ బిజినెస్ మేనేజర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో రైతు కొమురయ్య సాగు చేసిన పత్తి చేనులో రాశి అమెజ్ పత్తి ప్రదర్శన మంగళవారం రైతులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రాశి అమేజ్ పత్తి తొందరగా వచ్చే రకమని, రెండో పంటకు కూడా అనుకూలమని వివరించారు. రెండో పంటకు పచ్చ, తెల్ల దోమలను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో తట్టుకునే శక్తి కలిగించే అమెజ్ రకం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రాశి అమెజ్ సాగు చేసిన రైతులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ శ్రీరామ నర్సింగరావు, టిఏస్ఎం వెంకటరమణారెడ్డి, పిఓలు కోట శ్రీనివాస్ గౌడ్, శ్యాంసుందర్, 10 గ్రామాలకు చెందిన 250 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవ సైకిల్ ర్యాలీ

**సూర్య, ముత్తారం**



పోలీస్ అమరవీరుల దినోత్సవ సైకిల్ ర్యాలీ. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ముత్తారం మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ నుంచి బేగంపేట వయా ఇద్లాపూర్ మీదుగా ముత్తారం మండలంలోకి సైకిల్ ర్యాలీ ప్రవేశించగానే ఏసిపి మడత రమేష్ పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సర్వారం, లక్కారం, మచ్చుపేట గ్రామాల గుండా సైకిల్ ర్యాలీ రామగిరి మండలం బేగంపేట పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీసుల విధులు, త్యాగాల గురించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, రామగుండం ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాదరావు, మంథని సిఐ బి. రాజు, ముత్తారం ఎస్సై ఎన్. రవికుమార్, మంథని ఎస్ఐ సాగర్, కమాన్పూర్ ఎస్సై ప్రసాద్, మహిళా పోలీసులు సౌజన్య, ప్రత్యూష, శ్వేత, యువత సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. సైకిల్ ర్యాలీలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు రామగుండం ఏసిపి మడత రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మానసిక దివ్యాంగులకు నిత్యావసరాల సరుకులు అందజేత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు నిత్యావసర వారు సరుకులు అందజేశారు.సభ్యులు అనవేనా భవాని ప్రసాద్, గోలి మహేష్, కొండ బత్తుల ఆంజనేయులు, ఒడిగా గోపాల్ గారాల పుట్టినరోజు సందర్భంగా వారు ఇచ్చిన ఆర్థిక సహాయంతో స్ఫూర్తి మానసిక వికాస దివ్యాంగుల పునరావాస మరియు వృత్తి విద్యా శిక్షణ కేంద్రములో బియ్యము పప్పులు నూనెలు పండ్లు అందజేశారు.వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య మాట్లాడుతూ సభ్యుల సహకారంతో ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చింతపండు రాజమల్లు, వైద దశరథం, గండు వెంకటేశం, సయ్యద్ అతీఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌తో పాటు, వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ అనెడి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# గెలుపు బాటలో వెలిచాల ప్యానల్

## - అర్బన్ బ్యాంకు సభ్యుల నుంచి అనూహ్య మద్దతు - జగిత్యాలలో విస్తృత ప్రచారం

**సూర్య, జగిత్యాల**

కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్యానెల్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. ఘనవిజయం సాధించే దిశగా రోజురోజుకు బ్యాంకు సభ్యుల నుంచి అనుహ్య మద్దతు లభిస్తోంది. వెలిచాల మద్దతిస్తున్న ప్యానల్ గెలుపుతోనే అర్బన్ బ్యాంకు మహర్దశ లభిస్తుందని సంఘీభావం ప్రకటిస్తున్నారు. ప్యానల్ అభ్యర్థులకు కచ్చితంగా ఓటు వేసి గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు స్వయంగా ఒక ప్యానెల్ ను ఏర్పాటు చేశారు. నీతిమంతంగా నిజాయితీగా అర్బన్ బ్యాంకు అభివృద్ధికి పాటుపడాలనే పట్టుదలతో తన వంతుగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రత్యేకంగా జగిత్యాల ప్రాంతంలో రాజేందర్ రావు తండ్రి వెలిచాల జగపతిరావు పేరు తెలియని వారు లేరు. కరీంనగర్ రత్నం బ్యాంకు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. బ్యాంక్ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారు. నిజాయితీగా నీతిమంతంగా సేవలందించేలా తన ప్యానల్ ను నాలుగు సార్లు గెలిపించుకున్నారు. గతంలో 1972 నుంచి 1977 వరకు జగిత్యాల ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేశారు. జగపతిరావు ఈ ప్రాంతం అభివృద్ధికి విశేష కృషి చేశారు. నాడు తాగునీటి కోసం అష్ట కష్టాలు పడుతున్న ప్రజానీకానికి అండగా నిలిచారు. జగిత్యాల నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్తు వెలుగులు అందించిన ఘనత జగపతిరావు దే. ఇండ్లలో దీపాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న పేద ప్రజల ఇండ్లలో కరెంటు వెలుగులు నింపారు. సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించి గ్రామ గ్రామానా విద్యుత్ సౌకర్యం పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. దీంతోపాటు ఈ ప్రాంత రైతాంగం సంక్షేమం కోసం కొత్త కొత్త పరిశోధనలు అందించేందుకు దోహదపడేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అప్పటి పాలకులను ఒప్పించి పొలాస వ్యవసాయ క్షేత్రం ఇక్కడ ఏర్పాటు చేయించారు. తద్వారా పొలాస వ్యవసాయ క్షేత్రం ద్వారా పరిశోధనలు కొత్త కొత్త వంగడాల రూపకల్పనకు ఎంతో ధోహదపడుతున్నది. ఈ ప్రాంత రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి చెందాలనీ వెన్నుదన్నుగా నిలిచారు జగపతిరావు. ఇప్పటికీ రైతులు ప్రజల్లో జగపతిరావు పేరు



చిరస్మరణీయంగా నిలిచిపోయింది. ఇప్పటికి ప్రజలు జగపతిరావును గుర్తు చేస్తున్నారంటే ఆయన చేసిన అభివృద్ధి ముద్ర ప్రత్యేకమైనది. జగిత్యాల ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటుగా మార్క్ ఫెడ్ సంస్థకు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చారు. అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు ప్రసరించేలా చేశారు. అంతేకాకుండా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకొని కుల మతాలకతీతంగా వెలిచాల జగపతిరావు నాయకుడిగా, ప్రజల మనిషిగా.. ప్రజల ఆత్మబంధువుగా ముందుండి రాజకీయాలను నడిపించారు. అప్పటి పాలకులను మెప్పించి ఒప్పించి తన ప్రజల కోసం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు మంజూరు చేయించారు. అదేవిధంగా నాడు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఆవిర్భావంలో జగపతిరావు చేసిన కృషి నేడు సత్ఫలితాలను ఇస్తున్నది. బ్యాంక్ అభివృద్ధిలోనూ ప్రత్యేక కృషి ఉంది. నాలుగు సార్లు సొంతంగా ప్యానల్ ను ఏర్పాటు చేసి గెలిపించుకున్న ఘనత జగపతిరావుకి దక్కుతుంది. అదే ఒరవడితో ఆయన కుమారుడు వెలిచాల రాజేందర్ రావు తనదైన శైలిలో అన్ని వర్గాల వారితో మమేకమవుతున్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అండగా ఉంటున్నారు. వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కరీంనగర్ డిసిసి అధ్యక్ష పదవ రేసులోనూ ముందంజలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలు పుష్కరకాలం తర్వాత జరుగుతున్నాయి. దీంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వెలిచాల రాజేందర్ రావ్ ప్రత్యేకంగా ఒక ప్యానల్ ఏర్పాటు చేశారు. నీతిమంతంగా నిజాయితీగా అంకితభావం పట్టుదల సామాజిక చేసే వారిని ఒక ప్యానెల్ గా ఏర్పాటు చేశారు. తన తండ్రి జగపతిరావు బాటలో రాజేంద్రరావు నడుస్తున్నారు. తాను ప్రతిపాదించిన ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించేందుకు పట్టువదలని విక్రమార్కుడిలా ప్రత్యేక ఒరవడితో ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ ప్యానల్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. తమ బ్యాంకు అభ్యర్థులను ఎందుకు గెలిపించాలనే అవసరం పై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకు అభివృద్ధికి పాటుపడతారని ఎలాంటి అవినీతికి తావివ్వకుండా కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా తమ ఫ్యానల్ నడిపిస్తుందని, డిపాజిటర్ల నమ్మకాలను వమ్ము చేయరని స్పష్టం చేస్తున్నారు. ఇప్పుడున్న డిపాజిట్లను మూడింతలు పెంచుతామని నాలుగు కొత్త బ్రాంచ్ నుండి ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నారు. చిన్న అవినీతి మరక అంటకుండా బ్యాంకు ను అభివృద్ధి బాటలో నడిపిస్తామని రాజేందర్ రావు చెబుతున్నారు. కరీంనగర్, గంగాధర, జగిత్యాల ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తూ, తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంతో పాటు రోటరీ పార్క్, కాసుగంటి నారాయణరావు కళాశాల మైదానం, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాల్లోని వాకర్స్ అసోసియేషన్ బృందాలను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేకంగా కలిశారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ప్యానల్ అభ్యర్థుల వ్యక్తిత్వం చూసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గతంలో అవినీతి ఆరోపణలు ప్రత్యారోపణలు పనులు చేసుకున్న వారే మళ్లీ ఓటర్ల ముందుకు వచ్చి ఓట్లు అడగడం వింతగా ఉందని వారికి వివరించారు. తాము మంచి ప్యానెల్ ఏర్పాటు చేశామని వారిని ఆదరించాలని రాజేందర్ కోరారు. నీతిమంతమైన పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మద్దతుతో ఈ నియోజకవర్గ నుంచి నుంచి గాదె కార్తీక్, కూసరి అనిల్ ను తమ ప్యానెల్ లో అవకాశం కల్పించామని వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మద్దతు తమకు జగిత్యాల ప్రాంతంలో ఎంతో బలం వచ్చిందనీ, తమ ప్యానెల్ అభ్యర్థులు విజయం సాధించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ తో పాటు అదనంగా జగిత్యాల ప్రాంత అర్బన్ బ్యాంక్ ఓటర్ల సభ్యుల సహకారంతో తమ ప్యానెల్ ఘన విజయం సాధించి తీరుతుందని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో వాకర్స్ ను కలిసి ప్రచారం నిర్వహించారు జగిత్యాల కు చెందిన గాదె కార్తీక్, వేణుగోపాల్ కూసరి అనిల్ కుమార్ తోపాటు తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని వెలి చాల రాజేందర్ రావ్ విజ్ఞప్తి చేశారు.

## లొంగిపోయిన "బండి"కి బేగంపేట స్థూపం తో అనుబంధం

**సూర్య, సెంటినరీ కాలనీ**

45 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో పనిచేసి లొంగిపోయిన "బండి ప్రకాష్"కు బేగంపేటలో నిర్మించిన స్థూపంతో అనుబంధం ఉంది. బేగంపేట గ్రామంలో 2-12-1999 లో కేంద్ర కమిటీ సభ్యులైన కామ్రేడ్ నల్లా ఆదిరెడ్డి-శ్యామ్, ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డి-మహేష్, శీలం నరేష్-మురళి, కామ్రేడ్ లక్ష్మిరాజం ఎన్ కౌంటర్‌లో మృతి చెందగా, వారి స్మారకార్థం 13.11.2004 రోజు ఈ భారీ స్థూపం నిర్మించారు. అప్పట్లో ఈ స్థూపం నిర్మాణం బాధ్యతలు బండి ప్రకాష్ స్వీకరించి నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారు. ఈ క్రమంలో మందమర్రి ప్రాంతానికి చెందిన బండి ప్రకాష్ లొంగుబాటుతో ఇక్కడ చర్చనీయాంశంగా మారింది.



## ఎంవీటీసీలో విజిలెన్స్ వారోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని ఏపీఏ ఎంవీటీసీలో మంగళవారం విజిలెన్స్ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్ ఇచ్చిన పిలుపు మేరకు విజిలెన్స్ అవగాహనపై ప్రతిజ్ఞ నిర్వహించారు. "అవినీతి నిర్మూలన మన అందరి ఉమ్మడి బాధ్యత"లో భాగంగా సత్యనిష్ట ప్రతిజ్ఞ చేసారు. ఇన్చార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి సాంబయ్య, మార్త వీరన్న, వీటీసీ సిబ్బంది దివ్య, రేఖ, సుమలత, శిక్షణార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంగళవారం హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సమ్మిరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ గంగిశెట్టి జగదీశ్వర్, ఉపాధ్యాయురాలు పరాంకుశం సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు ఎంపిక

**సూర్య, కరీంనగర్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులు SGF రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. జోనల్ స్థాయిలో అండర్-14 విభాగంలో శివన్, అండర్-17 విభాగంలో పి. విశ్వంత్, వి. అభిరామ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో సంస్థ అధినేత వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థులు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించేందుకు తగిన వనరులు, శిక్షణ అందించాలి. రాష్ట్రస్థాయిలో విజయం సాధించి జాతీయస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యుప్ టివి అధినేత పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి రఘుపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ గంగారెడ్డి తిరుపతి రెడ్డి, మేకల సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, సిరిగిరి రాజశేఖర్, పస్తం కుమారస్వామి, దాసరపు రాజు, చందు, అశోక్, లోకేష్, వంశీకృష్ణ, రాయిశెట్టి సమ్మయ్య, మద్రి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ గ్రామసభ

**సూర్య, గన్నేరువరం**



గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2026-27 ఆర్థిక సంవత్సరంకుగాను ఉపాధి హామీలో జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజులులబ్ధి చేకూరేలా పని కల్పించే విధంగా నూతన పనులను ఎంపిక చేసి అంచనాలను తయారు చేయడం జరిగింది. ఉపాధి హామీలో చెప్పట్టే పనులు వ్యవసాయ పొలాలకు మట్టి రోడ్డు నిర్మాణాలు, అర్హత కలిగిన రైతులకు పశువుల పాకలు, గొర్రెల పాకలు, మొక్కల పెంపకం, ఉద్యానవన మొక్కల పెంపకం, అర్హత కలిగిన కుటుంబానికి వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణాలు, నాడెప్ కంపోస్ట్ పిట్‌లు నిర్మించుకోవచ్చు అని గునుకుల కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజేష్ గ్రామసభ వేదికగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ డైరెక్టర్ న్యాలపట్ల కనకయ్య గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ హన్మాండ్ల యాదగిరి, ANMలు పద్మ, మంగ, కారోబార్ ముల్కల అంజయ్య, గ్రామ పెద్ద మనుషులు హనుమండ్ల నరసయ్య, న్యాలపట్ల రాజయ్య గౌడ్, రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మండలధ్యక్షుడు

**సూర్య, ముత్తారం**



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రాజమల్లు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పరామర్శించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులర్పించారు. అధ్యక్షుడి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కురిక్యాల జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు సస్పెన్షన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ ఎండి.యాకుబ్ పాషా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో సంఘటనను ఉన్నతాధికారులకు నివేదించడం, వాస్తవాలు దాచడం, నిర్లక్ష్యం కారణంగా జడ్పీహెచ్ఎస్ కురిక్యాల గ్రేడ్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముగ్గురు సభ్యుల అధికారుల బృందాన్ని విచారణకు ఆదేశించారు. విచారించిన బృందం తమ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. ప్రధానోపాధ్యాయురాలు కమల జరిగిన సంఘటనను దాచిపెట్టాల్సిందిగా పాఠశాల సిబ్బందిని బెదిరించారని, విద్యార్థుల భద్రతను ఆమె విస్మరించారని, జరిగిన సంఘటనను ఉన్నతాధికారులకు తెలియజేయకుండా వాస్తవాలు దాచారని విచారణ కమిటీ తమ నివేదికలో వెల్లడించింది. దీంతో కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అమలులో ఉన్నంత కాలం ప్రధానోపాధ్యాయురాలు కమల ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళరాదని ఆదేశించారు. ఈ ఘటనలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా ఇదివరకే సస్పెన్షన్ అయిన విషయం తెలిసిందే.

# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

## - ప్రథమ చికిత్స వైద్యుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ గౌడ్, గణేష్

**సూర్య గంగాధర**

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తున్న ఆర్ ఎం పి,పి ఎం పి,ప్రథమ చికిత్స వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ఇటీవల టీజీఎంసి సభ్యులు దాడులు చేయడాన్ని ఆపాలని వారికి శిక్షణలు ఇచ్చి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ప్రథమ చికిత్స వైద్యులు వేణుగోపాల్ గౌడ్, గణేష్ అన్నారు. హైదరాబాద్ లోని ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో ప్రజా భవన్ ఇంచార్జ్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డికి ప్రథమ చికిత్స వైద్యుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మంద వేణు గోపాల్ గౌడ్,ప్రథమ చికిత్స వైద్యుల సంఘం జిల్లా నాయకులు కొమ్ము గణేష్లు మంగళవారం వినతి పత్రం అందజేసి పరిస్థితిని వివరించారు. మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎండార్స్ చేసి ఆన్ లైన్ చేపించి పంపించడం జరిగిందని తెలిపారు. పురాతన కాలం నుండి గ్రామీణ పేద ప్రజలకు అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజల మధ్యలో మమేకమై ఉంటున్నామని, రాత్రి, పగలు,చలికి, వానకు ఎలాంటి పరిస్థితుల్లో అయినా ప్రథమ చికిత్స వైద్యం అందించి తప్పనిసరి పరిస్థితుల్లో సంబంధిత ప్రభుత్వ హాస్పిటల్,లేదా పేషెంట్ల అభిప్రాయం మేరకు క్వాలీఫైడ్ డాక్టర్ల వద్దకు పంపించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. 429 జీవో ప్రకారము కొంత కాలం శిక్షణలు ఇచ్చారని గుర్తు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే గ్రామీణ వైద్యులకు శిక్షణలు ఇచ్చి, టీజీఎంసి సభ్యుల దాడులు ఆపి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు.




# శ్రీ వర్షితది ప్రభుత్వ హత్యే

## - విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం - శాతవాహన యూనివర్సిటి స్టూడెంట్ జేఏసి

**సూర్య, హుజురాబాద్**




వంగర గురుకులంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షితది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని, ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఇంకా ఎందరూ విద్యార్థులను బలి తీసుకుంటారని శాతవాహన యూనివర్సిటి స్టూడెంట్ లీడర్ జేఏసి చైర్మన్ చందమల్ల చైతన్య ఆరోపించారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాటాడుతూ శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తక్షణమే బాధ్యత వహించాలని, ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని, సిబ్బంది పై కూడా మెమో జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దురదృష్టకరమైన సంఘటనపై వెంటనే ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదని హెచ్చరిస్తున్నాం అని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్న కనీసం విద్యాశాఖ పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇంత వరకు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని, తక్షణమే విద్యాశాఖ మంత్రిని కేటాయించి గురుకులాల్లో మౌళిక సదుపాయాలను వెంటనే పునర్నిర్మాణం చేయాలని అన్నారు. డార్మెంటరి రూమ్స్ అన్ని చేంజ్ చేసి తక్షణమే విద్యా రంగానికి బడ్జెట్ ప్రవేశపెట్టి నూతన హాస్టల్స్ భవనాలను నిర్మించాలని కోరారు. విద్యాశాఖ పట్ల ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారంటే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి, ఓసిలలో ఉన్నటువంటి పేద కుటుంబంలో పుట్టినటువంటి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించకూడదని ప్రభుత్వం భావిస్తుందన్నారు. చదువుకుంటే ప్రశ్నించేతత్వం ఏర్పడుతుందని, అతి చిన్న వయసు లోనే చాలా మంది విద్యార్థులను బలిగొంటున్నారని, ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడన్నా పునరావృతం అయితే మాత్రం దీనికి రాబోయే రోజులలో విద్యార్థి లోకం కన్నెర్ర చేస్తుందని అన్నారు. అన్ని విద్యార్థి సంఘాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసేటువంటి అరాచకత్వాలను ఎండగటతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటి జేఏసి నాయకులు అరుణ్ కుమార్, కొండపాక రాకేష్, బండ అశోక్, సురేష్, విక్రమ్,వినయ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కూచిపూడి నృత్యపోటీలలో పారమిత విద్యార్థులు ప్రతిభ

**సూర్య కరీంనగర్**

అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి నృత్య పోటీలలో పారామిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ నృత్యపోటీలలో యస్.అక్షయ సాయి,యం.స్నేహారెడ్డి 10వ తరగతి,యన్.అద్వైత, యం.ప్రణవ సాయి, హంసికా యాదవ్, సి.హెచ్.హనీష 8వ తరగతి, వి.సాకేత్,అశ్విక్ యాదవ్ 7వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం, కాశీ విశ్వనాథ ఆలయం, అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్, నోబుల్ వరల్డ్ రికార్డ్, భుప్లాస్ వరల్డ్ రికార్డులనుండి ప్రశంసా పత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, నాగరాజు, నాట్యాచార్యులు వి.రంగాచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 27 నుండి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం అధికారులతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో నిజాయితీ పెంపొందించాలని అన్నారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పనిలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14432, లోగోకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఎం.శ్రీనివాస రావు, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వైద్యుడి ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**



నగరానికి చెందిన వైద్యుడు ఎంపటి శ్రీనివాస్ (41) అప్పుల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల సమాచారం ప్రకారం, శ్రీనివాస్ నగునూరులోని ప్రతిమ మెడికల్ కాలేజీలో అనస్తీషియా విభాగంలో రెండో సంవత్సరం చేస్తున్నాడు. ఆయనకు వివాహం అయ్యి ఒక కుమారుడు ఉన్నాడు. శ్రీనివాస్ కొంతమంది స్నేహితులకు కోట్ల రూపాయల అప్పులు ఇచ్చి తిరిగి పొందలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని, మానసికంగా విచారంతో ఇంజెక్షన్ తీసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య విప్లవశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని కరీంనగర్ టుటౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపారు.

# 67వసారి రక్తదానం చేసిన న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి అత్యంత అరుదైన "ఓ నెగటివ్" రక్తాన్ని 67వసారి దానం చేసి ప్రాణదాతగా నిలిచారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ఆగయ్య (70) గుండె శస్త్రచికిత్స కోసం అత్యవసరంగా రక్తం అవసరమవడంతో, కరీంనగర్ బ్లడ్ బ్యాంక్ ద్వారా సమాచారం అందుకున్న మహేందర్ రెడ్డి వెంటనే చేరుకుని రక్తదానం చేశారు. గత 31 ఏళ్లుగా రక్తదానం, ప్లేట్‌లెట్లు, ప్లాస్మా దానం చేస్తూ అనేక మందికి ప్రాణదాతగా మారిన ఆయన "ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి, ఆరోగ్యంగా ఉండండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. రక్తదానం చేసినందుకు బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు, శ్రేయోభిలాషులు మహేందర్ రెడ్డిని అభినందించారు.

# నవంబర్ 8న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ట

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మంత్రశిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కరపత్రికను మంగళవారం విశ్వబ్రాహ్మణ కులస్తులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకార రమేష్, విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీ జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయ పీఠాధిపతులు శ్రీ బసవత్తుల రాజమౌళీశ్వర స్వామి వారి పర్యవేక్షణలో నవంబర్ 8వ తేదీ నుంచి 10 పదవ తేదీ వరకు వైభవంగా స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎనిమిదో తేదీ నుండి పదవ తేదీ వరకు జరిగే స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు ఉప్పుల భాస్కరాచారి, కై రోజు రాజమౌళి, ఉమ్మడి సురాచారి, గుండారం శ్రీనివాసచారి, నిరంజనా చారి, రవీందర్, ఉమ్మడి సుదర్శన్, ఉమ్మడి రవి, మల్లికార్జున్, ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై వేధింపుల కేసులో లోతైన విచారణ

**- మరికొందరిపై విచారణ కొనసాగుతోంది - బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు**

**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో విద్యార్థులపై లైంగిక వేధింపుల కేసులో సంబంధిత పాఠశాల హెడ్‌మాస్టర్ ను సస్పెండ్ చేశారని..ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గత ఐదు రోజులుగా లోతైన విచారణ జరిపి నివేదిక సమర్పించినట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.కరీంనగర్ లో మంగళవారం ఆయన మాట్లాడుతూ అటెండర్ యాకూబ్ పాషాపై ఇప్పటికే పోక్సో కేసు నమోదు కాగా, హెచ్ఎం మరియు ఇతర సిబ్బంది పాత్రపైనా విచారణ కొనసాగుతోందన్నారు. "వారి పాత్ర



తేలితే వారిపైనా పోక్సో కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించాం" అని తెలిపారు. "పిల్లల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశం ఇది, కాబట్టి మీడియా సంయమనం పాటించాలి. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలి" అని బండి సంజయ్ సూచించారు.వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య ఘటనపై స్పందిస్తూ – "బీఆర్ఎస్ హయాంలోలాగే కాంగ్రెస్ పాలనలోనూ గురుకులాలు, హాస్టళ్ల దుస్థితి మారలేదు. ఇకనైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అన్నారు. ఇక, తెలుగు రాష్ట్రాల్లో వర్షాల నేపథ్యంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయని, అవసరమైతే అదనపు బృందాలను పంపేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు.

# దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

**- దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం పరిశీలన**

**సూర్య తిమ్మాపూర్**

స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమర యోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి విద్యా శిక్షణ కేంద్రానికి నూతన బస్సు ప్రారంభోత్సవం జరిగింది. 26 లక్షల రూపాయలతో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఈ బస్సును అందజేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బస్సును ప్రారంభించి మానసిక విద్యార్థులకు కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలను, వృత్తి విద్యా కేంద్రాన్ని స్థాపించి ట్రస్ట్ సభ్యులు నిర్విరామంగా దశాబ్దాల పాటు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగుల మానసిక వికాసానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలను కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మానసిక వికలాంగుల పాఠశాలలో 130 మంది విద్యార్థులు చదువుతున్నారని, 40 మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 136 మందికి కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో శ్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ డీజీఎం సిహెచ్ వెంకట రెడ్డి, బోర్డు డైరెక్టర్ తిరుమల, ట్రస్ట్ వ్యవస్థాపకులు బి.వెంకటయ్య, ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



**- తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ, ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. గర్భిణీలకు 4 ఏ.ఎన్.సి వైద్య పరీక్షల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారికి కచ్చితంగా నాలుగు ఏ. ఎన్. సి పరీక్షలు అయ్యేలా చూడాలని తెలిపారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యత పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఉన్నారు.

**- దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం పరిశీలన**

ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అలింకో సహకారంతో నిర్వహించిన దివ్యాంగులకు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. శిబిరానికి హాజరైన వారి వివరాలు, వైద్య పరీక్షల వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు.





# అకస్మాత్తుగా ఇండ్లపై పడిపోయిన కరెంట్ వైర్

**- ఇంటి నుంచి బయటికి రాకపోవడంతో ప్రాణాపాయం తప్పింది**

**- ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు**

**- సంబంధిత అధికారులు స్పందించి 11కెవి లైన్లు తొలగించి ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి**





**సూర్య, ముస్తాబాద్**

అకస్మత్తుగా కరెంట్ వైర్ తెగి ఇండ్లపై పడిపోవడంతో పెను ప్రమాదం తప్పిన ఘటన ముస్తాబాద్ లో చోటుచేసుకుంది.బాధితులు వివరాల ప్రకారం...ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన కర్రోళ్ల రేణుక,మౌనికల ఇండ్లపై 11 కేవి కరెంట్ వైర్ లైన్ ఉంది.మంగళవారం రోజు 11 కేవి కరెంట్ లైన్ తెగి ఇండ్లపై పడిపోయింది.ఇంట్లో టీవీ చూస్తున్న కర్రోళ్ల రేణుక,మౌనిక లు బైటకు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని వారు తెలిపారు.ఎప్పటికైనా ఈ వైర్ లైన్ వల్ల ప్రమాదం పొంచి ఉందని గ్రహించి అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ వైర్లను తొలగించాలని ఇంటి యజమానులు విన్నవించుకుంటున్నారు.



# మైనర్ విద్యార్థినులను అసభ్యంగా వేధించిన ఘటన

**- ప్రభుత్వ పాఠశాల అటెండర్ అరెస్ట్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న మహ్మద్ యాకూబ్ పాషా (30) మైనర్ విద్యార్థినులను అసభ్యంగా వేధించిన ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం, గీసుకొండ మండలం శాయంపేట గ్రామానికి చెందిన, ప్రస్తుతము కురిక్యాలలో నివసిస్తున్న యాకూబ్ పాషా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారిని వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులు అందాయి. పాఠశాల కార్యక్రమాల సందర్భంగా విద్యార్థినులతో ఫోటోలు దిగిన నిందితుడు, ఆ చిత్రాలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని బెదిరించినట్లు బాధితులు పేర్కొన్నారు.ఈ ఘటనపై జిల్లా చైల్డ్ , మహిళా సంక్షేమ అధికారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, మండల విద్యాధికారి, మండల అభివృద్ధి అధికారి తదితరులు పాఠశాలను సందర్శించి విద్యార్థినుల నుండి వివరాలు సేకరించారు. విచారణలో ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు నిజమని నిర్ధారణ కావడంతో, 27-10-2025 సాయంత్రం 5 గంటలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాధర పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా పోలీసులు బిఎన్ఎస్, పోక్సో, ఐటి చట్టాల కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు బాధ్యతను కరీంనగర్ రూరల్ అసిస్టెంట్ కమీషనర్ విజయ్ కుమార్ చేపట్టారు. వేగవంతంగా విచారణ జరిపిన ఎసీపీ, యాకూబ్ పాషా విద్యార్థినులపై లైంగిక దాడికి పాల్పడినట్లు నిర్ధారించడంతో, గంగాధర ఎస్ఐ, సిబ్బంది చర్యలు ప్రారంభించారు.దీని ఫలితంగా మంగళవారం కరీంనగర్ రేకుర్తి చౌరస్తా వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.ఈ సందర్భంగా ఎసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ %-% "మైనర్లపై లేదా మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై ఎలాంటి కనికరం చూపించము. ఇలాంటి చర్యలకు పాల్పడే వారు చట్టం ముందు తప్పించుకోలేరు" అని హెచ్చరించారు.అలాగే, "పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ స్థలాలలో మహిళలు లేదా విద్యార్థినులు వేధింపులకు గురైనట్లయితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలి. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి" అని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

కార్యాలయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ట్యాగ్ చేసిన మిల్లర్లు రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కావాల్సిన హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని, ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీ, అగ్రిమెంట్లు రెండు రోజుల్లోగా అందజేయాలని సూచించారు. 2024-25 ఖరీఫ్, యాసంగి సీజన్ సంబంధించిన సీఎంఆర్ గడువులోగా అందించాలని ఆదేశించారు. మిల్లులోని గన్ని సంచులను ఆయా కొనుగోలు కేంద్రాలకు వెంటనే తరలించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని, వాటిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రైస్ మిల్లర్ల ఇబ్బందులను పౌరసరఫరాల శాఖ దృష్టికి తీసుకెళ్తామని పరిష్కరించిన కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**- జిన్నింగ్ మిల్లులలో మిల్లుల్లో వసతులు కల్పించాలి**

జిల్లాలోని ఐదు సీసీఐ కొనుగోలు కేంద్రాలైన జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి రైతులకు కనీస వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధర, కపాస్ కిసాన్ అప్లికేషన్లో స్లాట్ బుకింగ్ తదితర అంశాలు తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తూనికలు కొలతలు శాఖ వారి ఆమోదించిన కాంటాలను వినియోగించాలని, అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు పొందాలని ఆదేశించారు. జిల్లాలోని 29 వేల మంది రైతులు కపాస్ కిసాన్ లో వివరాలు నమోదు చేసుకున్నారని సీసీఐ అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు రెండు ఏర్పాటు చేశామని ఆయా ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, మార్క్‌ఫెడ్ అధికారి హబీబ్, సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోసం కాదు రాబోవు తరం గురించి పని చేయాలి.

**- యావర్ రోడ్డు విస్తరణ ప్రభుత్వం దృష్టిలో ఉంది. - అసాధ్యం అనుకున్న పనులను పూర్తి చేసి చూపించాం**

**- జగిత్యాల మున్సిపాలిటికి అత్యధికంగా రూ. 62.50 కోట్ల నిధులు.- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం సహకారం ఉండాలనీ, నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని వచ్చే ఎన్నికల కోసం కాకుండా రాబోవు తరం గురించి పని చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల అభివృద్ధి పనుల కోసం వినతి పత్రం అందజేశాన న్నారు.అదే రోజు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ చివరి వారంలో రూ. 32 కోట్ల నిధులు మంజూరు కావడంతో కరెంట్, డ్రైనేజీ వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అమృత్ స్కీమ్ లో మంచి నీటి సరఫరా కార్యక్రమం చేపట్టామని,నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ జగిత్యాల లో విలీనం చేశాంమని. నేడు నిరంతరం జగిత్యాల అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపిస్తున్నానన్నారు. దీపావళి సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధికి నిధులు కోరగా 62 కోట్ల పైన నిధులు మంజూరు చేశారు. 8 ప్యాకేజీ లలో ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది. అర్బన్ హౌసింగ్ కాలనీ కోసం రూ. 20 కోట్లు నిధులకు ప్రపోజల్స్ పంపడం జరిగిందన్నారు. జగిత్యాల పట్టణానికి తెలంగాణ రాష్ట్రంలో



అత్యధిక నిధులు మంజూరు చేయటం ఆనంద దాయకమని జగిత్యాల పట్టణం జిల్లా కు గుండెకాయ వంటిది. ముఖ్యమంత్రి కి జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.కుదింపుకు గురైన జగిత్యాల పట్టణ విస్తీర్ణం పెరిగేలా ధరూర్, తిప్పన్నపెట్, లింగం పెట్, హస్నాబాద్ మోతే, టిఆర్ నగర్, నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనిల్లోని శివారు ప్రాంతాలను సర్వే నంబర్ లను కలపడం వల్ల ప్రభుత్వ స్థలం కూడా పెరిగిందన్నారు. రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి, భవిష్యత్ తరాలకు అనుగుణంగా విస్తరిస్తామని, డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ వచ్చిన తర్వాత ఇబ్బందులు ఉంటే తెలపాలనీ డ్రాఫ్ట్ ఒకే అయితే మాస్టర్ ప్లాన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. యావర్ రోడ్డు విస్తరణ కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంది. విస్తరణకు తన వంతుగా కృషి చేస్తా అన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం సహకారం ఉండాలనీజగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానన్నారు.అసాధ్యం అనుకున్న పనులకు ప్రజలు అధికారులు మంత్రులు ముఖ్య మంత్రి సహకారం తో సాధ్యం చేయటం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లతో కలిసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు.జిల్లా కేంద్రం గా మూడు జాతీయ రహదారులు మంజూరు అయ్యాయనీ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయనీ. రోళ్లవాగు చివరి దశలో ఉందనీ తెలిపారు.డ్రైనేజీ రోడ్లు కరెంట్ వసతుల కల్పన కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామనీ140 కోట్ల తో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాదిలోగా పూర్తి అవుతాయన్నారు.ప్రభుత్వ స్థలాలు ఎవరూ అక్రమించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనీ అధికారులను కోరారు. జగిత్యాల అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి, అడ్లూరి లక్ష్మణ్ కు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్. సమావేశంలోమాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు బాలే శంకర్, డిష్ జగన్, కుసరి అనిల్, చెట్పల్లి సుధాకర్. గుర్రం రాము, చందా పృథ్వీ, పిట్ట ధర్మరాజు, జంబర్తి రాజ్ కుమార్, శ్రీనివాస్, అహమ్మద్, పెద్దింటి రాజు, ఆరుముల్ల పవన్, ప్రబాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేష్, రంగు మహేష్, యంఏ ఆరిఫ్, ప్రవీణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో వృద్ధురాలు ఆత్మహత్య

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో ఆరోగ్యంతో వృద్ధురాలు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. పట్టణంలోని కూరగాయల మార్కెట్లో నివాసముండే సిరిపురం శంకర్ నారాయణ తల్లి అయిన సిరిపురం వీరలక్ష్మి గత పది సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్, హైదరాబాద్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వ్యాధి నయం కాకపోవడంతో బాధపడుతూ, నడవలేని స్థితిలో ఉండడం వల్ల జీవితంపై విరక్తి చెంది ఇంట్లో తలుపులు దర్వాజాలకు ఉపయోగించే రంగులను కడుగుటకు గాను తెచ్చి పెట్టిన పెట్రోల్‌తో మంగళవారం ఉదయం తన ఒంటిపై పోసుకొని కాల్చుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మరణం పై కుటుంబ సభ్యులకు ఎవరిపై ఏలాంటి అనుమానం లేదని తన కుమారుడు వీర శంకర్ నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు మంథని ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్

**సూర్య మల్యాల**



ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మంగళవారం మల్యాల మండలములో నూకపల్లి ప్యాక్స్ ఆధ్వర్యములో మద్దుట్ల గుర్రెగుండం ఓబులాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మరెడ్డి, మ్యాక లక్ష్మణ్ వోలి మహమ్మద్ కోరే రెడ్డి, చెటుపల్లి నరేష్,భూమన్న, మహిపాల్ రావు,శేఖర్ గౌడ్,నరసింహ రెడ్డి,పొన్నం మల్లేశం గౌడ్,రాజారెడ్డి,బండి రవి గౌడ్,గుగ్గిళ్ళ తిరుపతి బత్తిని మనోజ్ క్రాంతి గౌడ్ , యల్ల స్వామి రెడ్డి , పాక్స్ కార్యదర్శి అనిల్ , బండి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**సూర్య పెగడపల్లి**



ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. మండలం లోని బతకపల్లి లింగాపూర్, శాలపల్లి, సుద్దపల్లి, వెంగలాయపేట, దోమల కుంట, ఆరవెల్లి, మద్దులపల్లి గ్రామాల్లో మంగళవారం సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాములు గౌడ్ మాటాడుతూ ప్రభుత్వం రైతులకు వరి మద్దతు ధర కల్పిస్తుందని, రైతుల కోసమే ప్రభుత్వం వరిధాన్య కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిలో హిందూ మనోభావాలకు ప్రాధాన్యతనివ్వాలి

**- బీజేపీ రెడ్డబోయిన గోపి - కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు వినతి**

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అబి. వృద్ధిలో హిందూ మనోభావా లకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్, వీటీడీఏ వైస్ చైర్మన్ గరిమ అగ్రవాల్‌కు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కోటిలింగాలను అక్కడి నుండి మార్చే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ఆలయ ప్రాంగణంలో ఇతర మతస్తుల నిర్మాణాలు జరపకుండా కోటిలింగాలను జరపాలని ప్రయత్నం చేయడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. ముందుగా దర్గాను తొలగించిన పిమ్మట, ఇతర పనులు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, సంతోష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజు రెడ్డి , జిల్లా కార్యదర్శి గొప్పడి సురేందర్రావు, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావు, కోడె రమేష్, మీరాల్కర్ బాలాజీ, వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, బురుగుపల్లి పరమేష్, సౌల క్రాంతి, బిజెపి సీనియర్ నాయకులు గజ బింకర్ చందు, సురేష్ పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

**- మున్సిపల్ కమీషనర్ రవీందర్**

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు,ప్లాస్టిక్ ఏజెన్సీలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 8000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది.ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలన్నారు.వ్యాపార కార్య కలాపాలతో వెలువడిన చెత్తను తడి,పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు.లేనిచో %బాఔవీ%-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్,అశోక్,రికార్డ్ అసిస్టెంట్ జగదీష్,వార్డ్ ఆఫీసర్లు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,హేమంత్,రాజు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుడి ఎడమ కాలువ నిర్మాణా పనులకు రూ: 35.50 కోట్లు మంజూరు

**సూర్య - కథలాపూర్**



కలిగోట సూరమ్మ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువ భూ సేకరణ నిర్మాణ పనులకు రూ:35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు అయినట్లు మంగళవారం నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధ కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో ఈ నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. గత నెలలో ప్రభుత్వ విప్ రూ 10 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ప్రాజెక్టు పనులు శరవేగంగా పనులు కొనసాగుతుండగా ఈ నిధులు మంజూరు కావడంతో రెట్కతులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆయిల్ పామ్ పంట సాగుపై శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల్ రూరల్ మండలం లోని పొలాస రైతువేదికలో ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యంలో, భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ, పెదవేగి శాస్త్రవేత్త డాక్టర్ ఎం వీ ప్రసాద్ జిల్లాలోని ఏఈఓలకు, సహకార సంఘాల సీ ఈ వో లకు ఆయిల్ పామ్ పంటపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్స రాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు.ప్రభుత్వం ద్వారా జగిత్యాల జిల్లాలోని ప్రతీ పాక్స్ సోసిటీకి 100 ఎకరాల లక్ష్యం కేటాయించడం జరిగిందని, ఇట్టి లక్ష్యాన్ని త్వరిత గతిన సాధించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాకు నిర్దేశించిన 3750 ఎకరాల లక్షాన్ని సాధించాలని, కొత్త రైతులను గుర్తించాలని సూచించారి.ఈ కార్యక్రమంలో జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కె.స్వాతి, లోహియా కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు,పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఏఎస్ఐ ని సన్మానించిన ఎస్సై రమాకాంత్..

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి ఎఎస్ఐ ఆర్ మల్లేష్ మంగళవారం బదిలీపై బోయినపల్లి పోలీస్ స్టేషన్ నుండి కరీంనగర్ కమిషనరేట్ కు వెళుతున్న సందర్భంగా ఎ ఎస్ఐ మల్లేష్‌ని ఎస్ఐ శా లువతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్ రమాకాంత్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాజమాన్య హక్కులు లేకుండా రూ.100 కోట్ల ఆస్తి అక్రమంగా కబ్జా

**- పెట్రోల్ డీసెల్,కిరోసిన్ పంపు కోసం కేటాయిస్తే వారసత్వ ఆస్తిగా పంపకాలు**

**- ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

యాజమాన్య హక్కులు లేకుండా రూ.100 కోట్ల ఆస్తి అక్రమంగా కబ్జా చేశారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సహజంగా భూసేకరణ చేస్తే నిజమైన యాజమాన్య హక్కులు ఉంటే, పరిహారం చెల్లించాలి.రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారిని బుజ్జగించి, ఒప్పించి, మెప్పించి 60 ఫీట్ల వరకు విస్తరించినం,టవర్ రోడ్డు సైతం విస్తరించినం అన్నారు. న్యూ బస్టాండ్ వద్ద 1952 ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, దుకాణం లేకపోవడంతో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్య కు 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించింది.కేవలం పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం కోసం కేటాయించారు. పెట్రోల్ బంక్ కేవలం 4 గంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారు. 1952 లో మున్సిపల్ 20 గుంటలు పెట్రోల్ డీసెల్ కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం కిబాల రు.2,000 విలువతో కేటాయించింది అన్నారు. భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని మున్సిపల్ కోరినా, దారం వీరమల్లయ్య జీవిత కాలంలో ఎటువంటి ఆధార పత్రాలు సమర్పించలేదు. కిబాల 1975 వరకు మున్సిపాలిటీకి సమర్పించలేక పోయారు. దారం వీరమల్లయ్య మరణం నంతరం వారి వారసులు కిబాలా ను తెర పైకి తీసుకు వచ్చారు అన్నారు. కిబాల 1952 లో కేటాయించినట్లు పేర్కొన గా, 1958 లో పత్రం తయారీ అయినట్లు తేలింది. మున్సిపాలిటీ నోటీసులు జారీ చేయటంతో ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడం జరిగింది. అక్రమన దారులు ఇంజెక్షన్ కోసం వెళ్ళారు కానీ ఏనాడు యాజమాన్య హక్కుల టైటిల్ కోసం కోర్టులను ఆశ్రయించలేదు అన్నారు. పెట్రోల్ బంక్ కేవలం 4 గుంటల్లో మాత్రమే ఏర్పాటు చేశారని, మిగిలిన 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌసిల్ నంబర్ 140 ద్వారా తీర్మానం చేసింది. రోడ్డు విస్తరణకు పెట్రోల్ బంక్ వద్ద జనరేటర్ గది తొలగించాలని నోటీసు ఇస్తే, మంచాల కృష్ణ రిట్ పిటిషన్ వేశారు. పెట్రోల్ పంపు కోసం కేటాయించిన భూమి మినహా 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలనే మున్సిపల్ తీర్మానం 140 రద్దు చేయాలని మరో రిట్ వేశారు. మున్సిపల్ 140 తీర్మానం రద్దు చేయాలనే రిట్ చెల్లదని, యాజమాన్య హక్కుల



కోసం సివిల్ కోర్టు కు వెళ్లాలని కోర్టు ఆదేశించింది. రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రొసీజర్ ఫాలో కావాలని మాత్రమే కోర్టు సూచించింది అన్నారు. ఏ విధమైన యాజమాన్య హక్కులు లేకుండా సుమారు 100 కోట్ల ఆస్తిని అక్రమంగా అనుభవిస్తున్నారు అని విమర్శించారు.హై కోర్టు ఉత్తర్వులు సైతం దారం వీర మల్లయ్య వారసులకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. జగిత్యాల పట్టణంలోని మున్సిపాలిటీకి చెందిన సర్వే నంబర్ 138 లో ఏవిధమైన యాజమాన్య హక్కులు లేకుండా అక్రమ స్వాధీనంలో ఉన్న ఆస్తులను మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు లేఖలు రాస్తామని అన్నారు.

# రాజన్న భక్తులకు దర్శన సమయం పెంచాలి

**- పునర్నిర్మాణ పనులతో భక్తుల గందరగోళం - దర్గా-కోటిలింగాల మార్పుపై స్పష్టతనివ్వాలి**

**- బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**

**సూర్య, వేములవాడ**

వేములవాడలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న రీనోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని, అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గత పది, పదిహేను రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభవయ్యాయని, కానీ, వాటికి వ్యతిరేకం కాదని, అయితే కనీసం భక్తులకు రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలని మే 14న బంద్ సమయంలో అఖిలపక్ష కమిటీ తరఫున ఇదే డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కోటిలింగాలను



తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని, అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. దేవాదాయ శాఖ సెక్యులర్ శాఖనా? లేక మతపరమైన శాఖలా?" అని ప్రశ్నించారు. "పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు. వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాల న్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలని, లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండదన్నారు. ఇది కేవలం బీజేపీ సమస్య కాదు, హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం అని అభిప్రాయపడ్డారు. అవసరమైతే మళ్లీ వేములవాడ బంద్ పిలుపు నిస్తామని ప్రతాపరామకృష్ణ హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, వివేక్ రెడ్డి, సాయి, బిల్లా కృష్ణ, మహంకాళి శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, రేనికింది అశోక్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

**సూర్య పెగడపల్లి**

మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన ఉరుమళ్ళ ఎల్లారెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం ఎల్లారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి వెంట మాజీ సర్పంచ్ తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎలగొండ కృష్ణ హరి, ఇప్ప మహిపాల్ రెడ్డి, పెయ్యాల రాజు, ఇప్ప గంగారెడ్డి, ముంజ మధుకర్, పెయ్యాల నరసింహారెడ్డి, మాధవరెడ్డి, కాసం శ్రీనివాస్ రెడ్డి మౌలానా, ఉపేందర్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.



# కొనుగోలు చేశాం...కబ్జా చేయలేదు

**- సేవ చేసే కుటుంబం మాది**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపణలు పట్టించుకోను**

**- మంచాల కృష్ణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ చౌరస్తా వద్ద గల స్థలం కబ్జాకు గురైందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని స్థల యజమాని మంచాల కృష్ణ అన్నారు. జగిత్యాల పట్టణంలోని విరుపాక్షి గార్డెన్స్‌లో మంగళవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి స్థలం తమ వంశానికి సంక్రమించిన విధానాన్ని వివరించారు. మా తాత దారం వీరమల్లయ్య 1952 లో సర్వే నంబర్ 138 లో 20 గుంటల స్థలం మున్సిపాలిటీ నుండి రూ 2000 కు కిబాల ద్వారా కొనుగోలు చేశామ న్నారు. తర్వాత రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడం జరిగిందన్నారు. కావున కొనుగోలు చేసిన స్థలాన్ని కబ్జా చేశామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. తమ కుటుంబం సేవ చేయడంలో ముందుంటుందని స్పష్టం చేశారు. యావర్ రోడ్డు విస్తరణకు తన పెట్రోల్ బంకు అడ్డమైతే తొలగించడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే విలువైన ఆస్తులు కాపాడుకోవడానికి కోర్టును ఆశ్రయించడంలో తప్పు లేదన్నారు. ఈ సమావేశంలో స్థల యజమానులు దారం గోపి, గొల్లపల్లి లక్ష్మణ్ గౌడ్, ఉటూరి రమేష్ పాల్గొన్నారు.

## వరంగల్ మహా సమాఖ్య సీనియర్ సి. ఆర్. పి. ల సేవలు వినియోగించుకోవాలి

**- డిఆర్డివో రఘువరణ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ– సెర్ప్ సి.ఇ. ఓ. ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా లో వరంగల్ మహా సమాఖ్య వారి ఆధ్వర్యంలో సీనియర్ సి. ఆర్. పి. లచే 16 మండలాల్లో 16 మండల సమాఖ్యలకు, 12 గ్రామ సమాఖ్య లకు ప్రత్యేక శిక్షణ లు/అవగాహన కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి ఏ. రఘువరణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా మహిళ సమాఖ్య సమావేశంలో అయన పాల్గొనడం జరిగింది.జిల్లా ఎపిడి సునీత మాట్లాడుతూ సెర్ప్ ఆదేశాల మేరకు మండల, గ్రామ సమాఖ్య లను బలోపేతం చేయడానికి సీనియర్ సి. ఆర్. పి. ల ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆయా మండలాలలో సంస్థగత నిర్మాణం, సంస్థ ల బలోపేతం చేయడం, ఆదర్శ వంతమైన సంస్థలు గా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందివాలని అన్నారు.ఇట్టి సమావేశం లో డి. పి. య లు, రమేష్, నారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజ, కార్యదర్శి ఆమనీ, జిల్లా ఎపియం లు గంగాధర్, హుస్సేన్, త్రివేణి, చక్రవర్తి, సత్యం, సీఆర్పీ లు సలిమా, రజిత, స్రవంతి, కళావతి, రేణుక, సహన సుల్తానా, వనిత, అనిత, అన్ని మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు,కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్ తదితరులు హాజరైనారు.కళావతి, రేణుక, సహన సుల్తానా, వనిత, అనిత, అన్ని మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు,కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్ తదితరులు హాజరైనారు.

## పెద్దపల్లి డిస్టిక్ మై భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి ఐటిఐ కళాశాల మైదానంలో మై భారత్ (మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ అఫైర్స్ ) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక 963/2024 ఆధ్వర్యంలో "డిస్టిక్ లెవెల్ క్రీడా" పోటీలు (టోర్నమెంట్) నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 31వ తేదీ నుంచి 01/11/2025 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టోర్నమెంట్ లో భాగంగా , వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ ,షార్ట్ పుట్ , బ్యాడ్మింటన్ , చెస్ , పై టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వయసు 15–29 వయస్సు లోపు గల పురుషులు, మహిళలు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు ఆర్గనైజర్స్ రేషవేణి మహేష్: 7993604489 , రాకేష్ : 7780674425 ( వాలీబాల్ ), వేగోళం రిషి 9390559514(కబడ్డీ), కరుణాకర్ రెడ్డి 9908133143 కు సంప్రదించాలని తెలిపారు.

# సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు

**-విజయవంతంగా మెగా జాబ్ మేళా కార్యక్రమాలు -ప్రభుత్వ చొరవకు యువత హర్షం**

**- ప్రభుత్వ సంకల్పం సింగరేణి సౌజన్యంతో ఘనంగా ఏర్పాట్లు**

**- ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 7 పట్టణాల్లో భారీ జాబ్ మేళా కార్యక్రమాలు**

**- పాల్గొన్న 66,965 మంది నిరుద్యోగ యువత - ఒక ఉత్సవంగా, ఉత్సాహంగా కొనసాగుతున్న జాబ్ మేళాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగం ం ప్రతి నిరుద్యోగి స్వప్నం! తగిన విద్యార్హతలు ఉన్నా, హైదరాబాద్ నగరంలో కంపెనీల చుట్టూ తిరిగిన ఉద్యోగం లభిస్తుందన్న హామీ ఉండదు. అలాంటి పరిస్థితుల్లో, పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల యువత ముంగిటకే హైదరాబాద్ లోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి, వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కల్పిస్తోంది. నిరుద్యోగుల ముఖాలపై వెలుగులు నింపుతూ, సింగరేణి గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగ మేళాల రూపంలో ఒక బృహత్తర యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోంది. దాదాపు 24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది.

**- రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి చిరు తోడ్పాటు...**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పం... మెగా జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ ద్వారా కార్యరూపం దాల్చి విజయవంతంగా



నడుస్తోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆలోచనల తో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో గత ఆరు నెలల కాలంలో 7 పట్టణాల్లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమా లలో 66,965 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా, వారిలో 23,650 మందికి ఉద్యోగాలు లభించడం విశేషం. ఇంత భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించడం, పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడం బహుశా ఇదే ప్రథమం.

**- సింగరేణి ఏర్పాట్లపై సర్వత్రా హర్షం:-**

సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఈ భారీ మెగా జాబ్ మేళా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించింది. స్టాల్స్ ఏర్పాటు, ప్రచారం, భోజనం, హైదరాబాద్ నుంచి విచ్చేసిన ప్రైవేటు కంపెనీల ప్రతినిధులకు సౌకర్యాలు, మంచినీటి వసతి, సింగరేణి అధికారులు ,ఉద్యోగులు, సింగరేణి సెక్యూరిటీ మరియు రెస్క్యూ విభాగం వారి సేవలను ప్రజా ప్రతినిధులు, హాజరైన నిరుద్యోగ యువత ప్రత్యేకించి కొనియాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా సింగరేణి ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో నిర్వహించే సామాజిక బాధ్యత కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని సంస్థ చైర్మన్ మరియు ఎండీ నూనావత్ బలరామ్ నాయక్ తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగ మేళాలకు సంస్థ సంపూర్ణ సహకారం అందించనుందని, ఈ ద్వారా స్థానిక యువతకు, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి తన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో మెగా ఉద్యోగ మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

# రాజన్న క్షేత్రంలో సామూహిక కార్తీక దీపోత్సవ శోభ

**- ఆలయ ప్రాంగణంలో సుహాసినిల దీపారాధన**

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా మంగళవారం ఏడవ రోజు సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, శ్రీ భీమేశ్వర సదన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఆలయ ఈ ఈ రాజేష్ భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సువాసినిలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా పసుపు కుంకుమ, అక్షింతలు, గాజులు, స్వామివారి ఫోటోను వాయనంగా అందజేశారు. వారి వెంట ఆలయ ప్రధాన అర్చకుడు ఈశ్వర గారి సురేష్, ఏఈఓ జి శ్రావణ్ కుమార్, ఏఈ రామకృష్ణారావు, పర్యవేక్షకులుశ్రీకాంతాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్, జూనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు ఉన్నారు.









# సింగరేణిలో స్పెషల్ డ్రైవ్ కింద మెడికల్ బోర్డు నిర్వహించాలి

## -రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో స్పెషల్ డ్రైవ్ కింద మెడికల్ బోర్డు నిర్వహించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని వద్ద ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ కి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనారోగ్య కారణాలతో అన్ ఫిట్ లో ఉంచిన కార్మికులకు అటు మెడికల్ బోర్డ్ కి పిలవకుండా, ఇటు ఫిట్ ఇవ్వకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని, దాని వలన అన్ ఫిట్ లో ఉన్న కార్మికులు ఆర్థికంగా లక్షలాది రూపాయల నష్టపోతూ మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున వెంటనే వారికి స్పెషల్ డ్రైవ్ కింద మెడికల్ బోర్డు నిర్వహించాలని, అలాగే 8 నెలలుగా ఆగిపోయి ఉన్న మెడికల్ బోర్డు



ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే క్లరికల్ ఎగ్జామ్ ని కూడా వెంటనే నిర్వహించాలని, కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలని, విజిలెన్స్ పేరు మీద పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ కేసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, లేనిచో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 బ్రాంచ్ అధ్యక్షులు ఏ.శ్రీనివాస్, కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, ఫిట్ సెక్రటరీ దేవర రవికుమార్, ఇతర బ్రాంచ్ కమిటీ నాయకులు వెంకటేశ్వర్లు , ఎద్దు కుమార్,వేణుగోపాల్, అహ్మద్ పాషా, ప్రభాకర్,కారం సత్తయ్య, సదానందం,రాజేష్,జగదీశ్,రాజ్ కుమార్,విజేందర్ రెడ్డి,రాజేశం, హబీబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పూరీల్లు దగ్ధం..

**- రూ. 70వేల నగదు దగ్ధం, రూ. 1లక్ష వరకు ఆస్థి నష్టం**

**సూర్య, గంభీరావుపేట**



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పూరీల్లు, ఇంటి సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన గంభీరావుపేట మండలం (ముచర్ల) హీరాలాల్ తండాలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుగులోత్ రాజు నాయక్ చెందిన పూరిల్లు విద్యుత్తు డబల్ పేస్ రావడంతో షార్ట్ సర్క్యూట్ వల్ల పురిల్లు, ఇంటి సామాగ్రి దగ్ధమైంది.రూ. 70వేల నగదు మంటల్లో కాలిపోయాయని, సుమారు రూ.1లక్ష వరకు ఆస్థి నష్టం వాటిల్లిందని బాధితుడు రాజు నాయక్ వాపోయాడు.చాలా రోజుల నుండి విద్యుత్ సమస్యను సెస్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. సెస్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే నా పూరిల్లు దగ్ధమైందని, నేను నా కుటుంబం రోడ్డున పడ్డామని, ఇప్పుడు ఎక్కడ ఉండాలని తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సారియా అంజుమ్ అధ్యక్షతన అల్మాస్పూర్ గ్రామంలోని కెజిబివి పాఠశాల విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహిం చారు. గ్రామంలోని 220 మంది విద్యార్థులకు, దూమాల గ్రామంలోని ఏకలవ్య విద్యాలయంలో 442 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు విత్తనోత్పత్తిని ప్రోత్సహించాలి.

**సూర్య, చందుర్తి**



రైతు స్థాయిలో విత్తనోత్పత్తిని ప్రోత్సహించలని సదుద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని గ్రామగ్రామాన సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు వ్యవసాయ శాఖ, చందుర్తి ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వారితో కలిసి మండలంలోని జోగాపూర్ గ్రామములో క్యూ ఎస్ ఈ వి ద్వారా సరఫరా చేసిన వరి (%ఔ+ూ% 915) విత్తనం వరికెల ముకుందం అనే రైతు పొలంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ క్షేత్ర ప్రదర్శన లో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కోఆర్డినేటర్ డా. హరికృష్ణ, శాస్త్రవేత్తలు డా. కె. మదన్ మోహన్ రెడ్డి, డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ శాస్త్రవేత్త డా.ఇ. రజనీకాంత్ గ్రామానికి చెందిన ఇతర రైతులు పాల్గొని వారు స్వయంగా ఉత్పత్తి చేసిన ఇదే విత్తనాన్ని రానున్న పంట కాలానికి వినియోగిస్తామని వారి సుముఖతను తెలియజేసారు.

# సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి యజమాన్యం పెద్దపీట

**- పలు ప్రారంభోత్సవాలు చేసిన ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియాలో పలు అభివృద్ధి పనులను జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మంగళవారం ప్రారంభించారు. ఏరియా పరిధి లో గల పోతన కాలనీ లో వాకింగ్ ట్రాక్ ని ప్రారంభించారు. అనంతరం పోతన కాలనీ లో నూతన ఫంక్షన్ హాల్ యొక్క కేర్ టేకర్ రెస్ట్ షెల్టర్ ని ప్రారంభించారు. అలాగే బంగ్లాస్ ఏరియా లో పార్క్, వాకింగ్ ట్రాక్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆర్జీ-2 ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య, ఐటీయూసీ బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఏరియా అధికార ప్రతినిధి %ు% డీజీఎం పర్సనల్ అరవింద్ రావు, డీజీఎం సివిల్ ధనంజయ్ , ఐ.ఈ.డీ డీజీఎం కాలేపు. చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మొహ్మద్, సివిల్ ఈ.ఈ ప్రతాపగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ లో పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం పోలీసులు చేస్తున్న త్యాగాలను ప్రజలు గుర్తించాలని అన్నారు. పూర్వం పోలీసులు తమ విధుల నిర్వహణలో భాగంగా ప్రజల కోసం ప్రాణాలు త్యదీవారని అన్నారు. పోలీసులు ప్రజల్లో ఒక భాగమని,



ప్రజలు పోలీసులు చేస్తున్న సేవలకు సరైన గుర్తింపు నివ్వాలని అన్నారు. వారి సేవలను మరొకసారి గుర్తుంచుకోవడానికి యువకులతో, విద్యార్థులతో, పోలీసులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అంబేద్కర్ విగ్రహం నుండి రాజపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. కాగా ర్యాలీలో పాల్గొన్న వారికి పండ్లు అందజేశారు. ఈ ర్యాలీలో ఏసిపి మాధవి తో పాటు, హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు యూనస్ అలీ, రాధాకృష్ణ, తిరుపతి, ఎస్ఐ కమల, సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, పలువురు కానిస్టేబుళ్లు, యువకులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డికి పలువురి పరామర్శ.

**- రామిడి కుటుంబానికి పరామర్శల వెల్లువ**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తోపాటు ఆయన సోదరులను మంగళవారం పలువురు నాయకులు అధికారులు పరామర్శించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన రామిడి తిరుపతిరెడ్డి మాతృమూర్తి రామిడి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత రామిడి కుటుంబ సభ్యులను పలువురు తమ స్వగ్రామం మీర్జంపేటలో సోమవారం పరామర్శించారు. రాధమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తోపాటు ఆయన సోదరులను పరామర్శించిన వారిలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మార్కెట్ డైరెక్టర్లు ఏనగంటి రవి, దాగేటి రామచంద్రం, పంచాయితీ కార్యదర్శులు, నాయకులు బాలే శివప్రసాద్, బండ నరసింహా రెడ్డి, గుంపుల మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్, మెట్టు శ్రీశైలం గౌడ్, పొట్యాల నర్సయ్య గౌడ్, ముత్యాల సందీప్, యం కిరణ్, గుర్రాల మహేందర్ రెడ్డి, లతో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.



## జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నం

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ**

**సూర్య, రుద్రంగి**

సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమని, దాడికి నిరసనగా హైదరాబాద్లో నవంబర్ 1న నిర్వహించే భారీ నిరసన కార్యక్రమానికి మండలం నుండి ప్రజలు భారీగా తరలిరావాలని రుద్రంగి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ వి హెచ్ పి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి అప్రజాస్వామికమన్నారు. దాడి చేసిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్ లో నవంబర్ 1న భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. నిరసన కార్యక్రమానికి మండలం నుండి కులాలకు అతీతంగా మండల ప్రజలు భారీగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్కూరి దాసు, దయ్యాల కమలాకర్, బోయిని చంద్రయ్య, పెద్దులు, సింగారపు గంగారెడ్డి, లింగయ్య, నేదురి సునీల్, లచ్చిరెడ్డి, సుదర్శన్, నరసింగరావు, మల్లేషం, నర్సయ్య, నాగేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పువాడ రైతు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని తూర్పువాడ రైతు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రుద్రంగి తూర్పువాడ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దయ్యాల కమలాకర్, ఉపాధ్యక్షులుగా తర్రె సుదర్శన్, కార్యదర్శిగా గడ్డం మహేందర్, కోశాధికారిగా బోయిని చంద్రయ్య, రైటర్గా సింగారపు గంగారాజం, సభ్యులు దయ్యాల పెద్దులు, గాదె నర్సయ్య, ద్యావల రవి, కోల మల్లేశం, ఆర్మూర్ నర్సయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తూర్పువాడ రైతు సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్ల అందజేత

**- ఏఎస్ఐ సంపత్ రెడ్డి**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్లో మంగళవారం మిస్సింగ్ మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ బి. సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల వివరాలను సిఈఐఆర్ పోర్టల్లో అప్ లోడ్ చేయగా, వాటిని గుర్తించి మూడు మొబైల్ ఫోన్లను బాధితులైన చెంచాల శ్రీనివాస్, బుర్ర రవి, తోట అరవింద్ లకు తిరిగి అప్పగించినట్లు తెలిపారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పౌరులకు తమ పోయిన మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందే అవకాశం ఉన్నదని వివరించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయిన వెంటనే వాటి వివరాలను వెబ్‌సైట్లో నమోదు చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పౌర సేవలను మరింత పారదర్శకంగా అందించడం పోలీసు శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాచపల్లిలో పలుచోట్ల చోరీకి పాల్పడిన దొంగలు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో సోమవారం రాత్రి సమయంలో పలుచోట్ల చోరీకి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాచపల్లి జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఆఫీస్ యొక్క తాళం పగలగొట్టి బీరువా తెరిచి ఉంచి, తాళం వేసి ఉన్న రెండు క్లాస్ రూమ్స్ గదుల డోర్లను పాక్షికంగా డమేజ్ చేశారని, స్కూల్ యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం ఒక ఖాళీ లాప్టాప్ బ్యాగ్ ఆఫీస్ నుండి దొంగలింపబడినదని, అలాగే రాచపల్లిలో వేరే ఇంట్లో దొంగిలించబడిన ఒక వ్యక్తికి చెందిన నల్లటి క్యారీ బ్యాగ్ ను క్లాస్ రూమ్ లో పడవేశారని, ఆ బ్యాగ్ లో ఆ వ్యక్తికి సంబంధించిన డాక్యుమెంట్ పేపర్లు కూడా ఉన్నాయని, అంతేకాకుండా రాచపల్లి గ్రామ బస్టాండ్ ఆవరణలో గల కిరాణా షాప్ ,టిఫిన్ సెంటర్, సెలూన్ షాప్ ల లాక్ లను పగలగొట్టినారని, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

## అనారోగ్య కారణాలతో వృద్ధురాలు ఆత్మహత్య

**సూర్య, మంథని**

మంథని మున్సిపల్ పరిధిలో ఆరోగ్యంతో వృద్ధురాలు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. పట్టణంలోని కూరగాయల మార్కెట్లో నివాసముండే సిరిపురం శంకర్ నారాయణ తల్లి అయిన సిరిపురం వీరలక్ష్మి గత పది సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్, హైదరాబాద్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వ్యాధి నయం కాకపోవడంతో బాధపడుతూ, నడవలేని స్థితిలో ఉండడం వల్ల జీవితంపై విరక్తి చెంది ఇంట్లో తలుపులు దర్వాజాలకు ఉపయోగించే రంగులను కడుగుటకు గాను తెచ్చి పెట్టిన పెట్రోల్‌తో మంగళవారం ఉదయం తన ఒంటిపై పోసుకొని కాల్చుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మరణం పై కుటుంబ సభ్యులకు ఎవరిపై ఏలాంటి అనుమానం లేదని తన కుమారుడు వీర శంకర్ నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు మంథని ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్

**సూర్య, మల్యాల**

ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మంగళవారం మల్యాల మండలములో నూకపల్లి ప్యాక్స్ ఆధ్వర్యములో మద్దుట్ల గుర్రెగుండం ఒబులాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.



## రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం లయన్స్ క్లబ్ వారు ఆపరేషన్ అవసరం ఉన్నవారికి మంగళవారం షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స నిమిత్తం కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, ఉపాధ్యక్షులు పోకల ఆంజనేయులు, సెక్రటరీ ముదతనపల్లి సారయ్య, కోశాధికారి మారుపాక రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్ చైర్మన్ కణాంపురం రాజేందర్ హాజరై మాట్లాడారు. గత ఐదు దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలోని పేదలకు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని, నిరుపేద కుటుంబాల మహిళలు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వారంలో రెండు రోజులు లయన్స్ భవన్ లో ఉచిత కంటి పరీక్షలతో పాటు షుగర్ పరీక్షలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, సామాజిక సేవలో జిల్లాలోనే రామగుండం లయన్స్ క్లబ్ ఆదర్శంగా పనిచేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేకుర్తి ఆసుపత్రి వైద్యులతో పాటు సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి, ఆకుతోట రంగమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5.80 లక్షలతో కమ్యూనిటీ హాల్, సీఈఆర్ క్లబ్ కు కలర్ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ కు, సీఈఆర్ క్లబ్ కు కలర్ లు(రంగులు)వేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వీటికి కలర్ లు లేవని ఏఐటియుసి ఆర్జీ-3 సెక్రటరీ ఏం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి లు జీఎం నరేంద్ర సుధాకరరావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కమ్యూనిటీ హాల్ కు రూ.3.01 లక్షలు, క్లబ్ కు రూ.2.79 లక్షల నిధులు కేటాయించారు. దీంతో సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఈ రంగులు వేశారు.





# పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

## - రైతులు దళారుల చేతిలో మోసపోకుండా...

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాటన్ కార్పొరేషన్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, జాయింట్ కలెక్టర్ వేణు, డీ.ఎం.వో ప్రవీణ్ రెడ్డిలు అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గొల్లపల్లిలో గల పరమేశ్వర కాటన్ ఇండస్ట్రీస్‌లో మంగళవారం సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...08 తేమ శాతంతో రూ.8,110ల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ రైతులు నష్టపోకుండా ఆదుకుంటుందన్నారు. స్లాట్ బుకింగ్ పద్ధతిలో రైతులు పత్తి పంటను మద్దతు ధరకు విక్రయించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ముందుగా కాపాస్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని ఈ యాప్ ద్వారా సమీపంలోని జిన్నింగ్ మిల్లుల్లో పత్తి పంటను విక్రాయించాలనుకుంటే స్లాట్ బుకింగ్ చేసుకోవడం ద్వారా ఏ రోజు, ఎన్ని గంటలకు పత్తి విక్రాయించాలనో తెలియజేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులు ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు పత్తి పంటను విక్రయిం చుకోవచ్చునని వెల్లడించారు. పత్తి పంట పండించే రైతులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు. కౌలుదారులు మండల వ్యవసాయ శాఖ అధికారి నుండి కౌలు రైతు ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, తోట చంద్రయ్య, మాజీ సర్పంచులు కటకం రవీందర్, ఆకుల ఓదెలు, శిలారపు అనిత మల్లయ్య, జిన్నింగ్ మిల్లు యజమాని కృష్ణ అగర్వాల్, ఏ.ఎం.సి కార్యదర్శి సురేందర్ లతో పాటు మాజీ ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# టీకాలు వేయడం ద్వారా వ్యాధుల నుండి రక్షణ

## - పశు వైద్య సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్

**సూర్య మెట్‌పల్లి**



నాలుగు నెలలు నిండిన పశువులకు టీకాలు వేయించడం ద్వారా పశువులకు వచ్చే వ్యాధులనుండి రక్షణ లభిస్తుందని. పశు వైద్య సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బోనగిరి నరేష్ అన్నారు. మండలంలోని సత్తెక్కపల్లి గ్రామంలో పశు వైద్య సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ నరేష్ ప్రారంభించి మాట్లాడారు. ఆవులు, గేదెలు, నాలుగు నెలలు నిండిన పశువులకు గాలి కుంటు టీకాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, పశు వైద్య సహాయ సిబ్బంది రమణయ్య , గంగాధర్, రమాదేవి, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ చిరంజన్, దిలీప్, మోహన్, పాడి రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దీన్ పాషా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో కేక్ ఏర్పాటు చేసి పాషాతో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,పొట్ట రేవంత్, ముద్దం ప్రశాంత్,మజ్జు, దాసం చందు,మద్దెల వసంత్,నిరేటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని జెడ్ పిహెచ్ఎస్‌లో బాలికల పట్ల జరిగిన అమానుష సంఘటనను ఖండించి దోషులను శిక్షించాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాలలో మాట్లాడుతూ కురిక్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న యాకూబ్ పాషా గత కొంతకాలంగా బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం బాలికలను వేధించడం జరుగుతూ వస్తుంది. విషయం తెలిసి ఉపాధ్యాయులు యాకూబ్ పాషా నీ హెచ్చరించినప్పటికిని తన ప్రవర్తనను మార్చుకొనక అమ్మాయిల వాష్ రూమ్ లో సీక్రెట్ గా కెమెరా అమర్చి వీడియోలు తీసి అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేస్తున్న విషయాన్ని ఖండించడం జరిగింది. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజేయడంలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయురాలు కమలను సస్పెండ్ చేయడం కాదు పూర్తిగా విధుల నుంచి తొలగించాలని మిగతా ఉపాధ్యాయ బృందాన్ని కూడా సస్పెండ్ చేయాలని నిందితుడైన యాకూబ్ పాషాను విధులనుంచి తొలగించి ఫోక్సో చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు అరవ లక్ష్మి, సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, పట్టణ అధ్యక్షులు బొందుకూరు శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, నరేందుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, వేముల దేవరాజం, సిరిపురం గంగారాం, భాషెట్టి దుబ్బరాజం, రాయికల్ రామచంద్రం, కె ఆర్ కృష్ణ పాల్గొన్నారు

# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఓటర్లను కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల బరిలో నిలబడ్డ నవీన్ కుమార్ యాదవ్‌కు మద్దతుగా మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని అంబేద్కర్ నగర్, తవకల్ నగర్‌లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని మంత్రి అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా తామందరం అండగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఓటర్లకు మంత్రి అడ్లూరి హామీ ఇచ్చారు. నవీన్ కుమార్ యాదవ్ సేవా దృక్పథంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద ఉన్న అన్నివేళలా ఆదుకుంటూ ఉంటున్న వ్యక్తిగా గుర్తింపు పొందినందున మీరందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు.

# రక్తదానం చేసిన రాయికల్ బీజేపీ పట్టణ అధ్యకుడు

**సూర్య,రాయికల్**



జగిత్యాల మండలం అంతర్గాంకు చెందిన పేషెంట్ వేంకట నర్సు ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స కోరకు అడ్మిట్ కాగా అత్యవసరంగా "ఓ" నెగెటివ్ రక్తం అవసరం ఉందని వైద్యులు కోరగా అట్టి సమాచారం అందుకున్న బీజేపీ రాయికల్ పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి వెంటనే స్పందించి సమయానికి రక్తాన్ని అందించి వేంకట నర్సు ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా ఈ మధ్యకాలంలో ప్రాణపాయ స్థితిలో ఉండి ఓ నెగెటివ్ రక్తం అవసరం ఉన్న రోగులకు అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందుకున్న వెంటనే బాధ్యతతో స్పందించి 28 సార్లు రక్త దానం చేసిన రాయికల్ పట్టణానికి చెందిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డిని పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు,పలువురు ప్రజా ప్రతినిధులు మల్లారెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు.

# సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సందర్శన

**సూర్య కరీంనగర్**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్, శిశుగ్రహాలను సందర్శించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువుకుని ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు.ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు. పిల్లలు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, శిశు గ్రుహలోని పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలకి పండ్లను పంపిణీ చేశారు.ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా ఆదేశించారు. ఉద్యోగ కొరత ఉన్నట్టు గుర్తించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తో పాటు శిశు గ్రుహ, బాల సదన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వరి పంటలో అగ్గి తెగులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## - వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్

**సూర్య, సెంటినరీ కాలనీ**



వరి పంటలో అగ్గి తెగులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రామగిరి మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో వరి పొలాలను రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సందర్శించారు. వరిలో కంకి నల్లి, అగ్గి తెగులు సోకడం గమనించారు. కంకినల్లి ఆశించిన వరిపై గొలుసు నల్లగా మారి తద్వారా దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు.దీని నివారణకు స్పైరో మెస్పిన్, ప్రాపర్ గేట్ 2 ఏంఎల్ /లీటర్ నీటితో పిచికారి చేయాలని సూచించారు. అగ్గి తెగులు సోకిన వరి పైరు ఆకులపై కండే ఆకారం మచ్చలు, కంకి కింద నల్లగా మారి గొలుసు తాలుగా మారుతుందని, దీని నివారణకు ఐసోప్రో తయోలిన్ 2 ఏంఎల్ / లీటర్, టెబుకోనజోల్ 2 ఏంఎల్/లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ సందర్శనలో ఏఈఓలు నవీన్, అరవింద్, రైతులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ

## - వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల నిర్వహణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల డ్రగ్స్ నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అధికారి సామల రాజేశం మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల ప్రస్తుత యూత్ పక్కదారి పట్టే అవకాశాలు చాలా ఉన్నాయని, నేటి బాలలే రేపటి పౌరులు అన్న ఉద్దేశంతో నేటి విద్యార్థినులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. డ్రగ్స్ వల్ల విద్యార్థులు, పౌరులు తమ వ్యక్తిగత అభివృద్ధిని కోల్పోవడం అలాగే డ్రగ్స్ అలవాటు పడిన వారు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నషా ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా విద్యార్థినులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవితా రాణి, కళాశాల ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, కరెస్పాండెంట్ శ్రీపాద నరేశ్, అంగన్వాడి టీచర్ పద్మ, విద్యార్థినులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేయాలి

**- ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్**

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాట్లాడుతూ.. మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సీజేఐ బి ఆర్ గవైపై దాడిని నిరసిస్తూ నవంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ ర్యాలీ ని పెద్ద ఎత్తున విజయవంతం చేయుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో ఉన్న దళితులందరూ ప్రజాస్వామ్యవాదులు మానవతావాదులు పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున హైదరాబాద్కు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాం.అన్ని గ్రామాలలో వెహికల్‌లు మాట్లాడుకొని పెద్ద ఎత్తున జిల్లాలో ఉన్న అన్ని మండలాల గ్రామాల నుండి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిస్తున్నాం.మనకు ఆత్మగౌరవమే ముఖ్యం ఏది కాదు అందుకని దాడి చేసినటువంటి లాయర్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని దీని వెనకాల ఉన్న కుట్ర దారులను కూడా పట్టుకొని శిక్షించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నారు. చలో హైదరాబాద్ అత్యంత సవాల్తో కూడుకున్నది మన దళితుల ఆత్మగౌరవం కోసం జరుగుతుంది కాబట్టి ప్రతి మాదిగ బిడ్డ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం, మల్లారం రాజయ్య,పొత్తూరి మోజెస్,మల్లారపు లక్ష్మణ్,మల్లారపు రవి,పర్లపల్లి దేవయ్య,పసుల గంగరాజు,పసుల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య సేవలు...

**సూర్య, రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మానసిక ఆరోగ్య కార్యక్రమం ఆధ్వర్యంలో మానసిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య సేవలు అందించినట్లు జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ తెలిపారు. అవసరం మేరకు అవగాహన, కౌన్సెలింగ్ సైతం ఇవ్వడం జరిగిందని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల మానసిక వ్యాధిగ్రస్తులు ఈ సేవలను వినియోగించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎటువంటి మానసిక సమస్యలకైనా మతిమరుపు, నిద్రలేమి,అతి నిద్ర, ఫిట్స్,అతి కోపం,ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు అధిగమించాల్సిన తీరు,ఆల్కహాల్ సంబంధిత వాటిని మాన్పించుటకుకొరకు, ఒంటరితనం, భ్రమల్లో గడపకుండా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు ఊహించుకోవడం లాంటి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తామని తెలిపారు.అంతే గాకుండా మానసిక ఆరోగ్యం కాపాడుకోవడం చాలా ముఖ్యమని,మానసిక సమస్యలు ఎదురుకోకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించడం, అవసరమయ్యే కౌన్సిలింగ్ తీసుకోవడం చేయాలని, వారికి గానీ, వారి స్నేహితులకు గానీ మానసిక సమస్యలేవైన ఎదురైతే వెంటనే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి వెళ్ళడం చేయాలని సూచించారు. ప్రతి రోజూ యోగా,మెడిటేషన్ చేయడం ద్వారా ప్రశాంతమైన మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండవచ్చునని మానసిక సమస్యలకు ఎటువంటి ఆందోళన చెందకుండా, మొహమాటం లేకుండా వారికి మానసిక సమస్యలు తలెత్తితే నేరుగా వైద్యులను సంప్రదించాలని లేదా ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 14416 టెలి మానస్ ని సంప్రదించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.వి.రాహుల్ కుమార్, డా విజయ మహాలక్ష్మి, మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ మహమ్మద్ మంజూర్, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

**సూర్య, ఇల్లంతకుంట**

మండల కేంద్రంలో ప్రయాణికులకు సౌకర్యంగా వుండే స్థలంలో సులభ్ కాంప్లెక్స్ వెంటనే ఏర్పాటు చేయాలని సామాజిక ఉద్యమకారుడు, ఏమ్మార్పి ఏస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నూతన మూత్రశాలలు నిర్మించే స్థలం సరైందికాదన్నారు. వ్యాపారాలకు సంబందించిన దుకాణాలు, మహనీయుల విగ్రహాలు ఉన్నాయని,బస్టాండ్ కూడలి మధ్యలో మూత్రశాలలు నిర్మాణం చేపడితే ఉపయోగంకంటే ఇబ్బందులే ఎక్కువ ఉంటాయన్నారు.వివిధ గ్రామాల నుండి వచ్చి పోయే ప్రయాణికులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతారని అన్నారు,ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ప్రక్కన లేదా వెనుక భాగంలో నిర్మాణం చేపట్టే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయాణికులకు సౌకర్యం లేకుండా నిర్మాణం చేపడితే పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.

## మోంథా తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దార్ పుష్పలత**

**సూర్య, రుద్రంగి**

మండల రైతులు,ప్రజలు “మోంథా” తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ పుష్పలత సూచిం చారు. రానున్న రెండు రోజుల పాటు తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు ఉన్నందున రైతులు జాగ్రత్త పాటించాలన్నారు. వాతావరణ కేంద్ర సూచనల మేరకు రెండు రోజులలో (28, 29 తేదీలలో) భారీ వర్షాల నేపథ్యంలో వరి కోయని రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. వరి కోతలు కోసిన వారు కొనుగోలు కేంద్రాలలో వరికుప్పలు తడవకుండా, రంగు మారకుండా కుప్పలపైన, క్రింద టార్పాలిన్ కవర్లు కప్పలన్నారు. చుట్టూ నీరు నిలవకుండా కందకాలుగాని, దాన్యపు తాళ్ళు (ఉనుక) కుప్పల చుట్టూ ఉంచుకోవాలని, పల్లపు ప్రాంతాలలో గల ధాన్యపు కుప్పల ను ఎత్తుప్రాంతాలకు తరలించుకోవాలి అన్నారు. తుఫాను ప్రభావం ముగిసే వరకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## గౌడ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా పులి లక్ష్మిపతి గౌడ్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయి నపల్లి మాజీ జడ్ పిటిసి పులి లక్ష్మిపతి గౌడ్ గౌడ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా నియమి తులయ్యారు. ఈ మేరకు జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ తన నివాసంలో నియమక పత్రం అందజేశారు.మరోవైపు జిల్లా ఉపా ధ్యక్షులుగా గన్నగోని ధర్మగౌడ్, అధికార ప్రతినిధులుగా కోలా నారాయణ గౌడ్, బోయినిపల్లి గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా బొంగోని అశోక్ గౌడ్‌లను నియమిస్తూ కూడా జిల్లా అధ్యక్షులు చిదుకు గోవర్ధన్ గౌడ్ నిర్ణయం తీసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గౌడ సామాజిక వర్గం ఐక్యత కోసం, గౌడ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నందుకు వీరి సేవలను గుర్తించి నియామాకాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. రానున్న కాలంలో గౌడ్‌ల సంక్షేమం కోసం, గౌడ సంఘ భవన నిర్మాణం, సంఘ బలోపేతంకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్, జిల్లా కోశాధికారి మషం తిరుపతి గౌడ్‌లు పాల్గొన్నారు.

## జగిత్యాల డిసిసి అధ్యక్షా పదవి మున్నూరు కాపులకు ఇవ్వాలి

**- ముకాస రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య**

**సూర్య-కథలాపూర్**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షా పదవి మున్నూరు కాపులకు ఇవ్వాలని మంగళవా రం ముకాస రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను హైదారాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మున్నూరు కాపు నాయకులు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో విడుదల చేయడం అభినందనీయంమని,జిల్లా అధ్యక్షా పదవిలో కూడా బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ మున్నూరు కాపులకు జిల్లా అధ్యక్షా పదవిలో సముచిత స్థానం కల్పించాలని కోరారు.

## కన్నాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పశువైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గాలికుంటు నివారణ టీకాలను పశువులకు ఉచితంగా వేశారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి వి. మాధవ రావు మాట్లాడుతూ... పశువుల రక్షణ, అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాడి పశువుల పెంపకందారులు ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశు సమర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్య రక్షణ, ఉత్పత్తి పెంపు, పాల ఉత్పత్తి అభివృద్ధికి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పాడి పశువుల పెంపకం కీలకపాత్ర పోషిస్తుందని, అందరూ పశువులను సంరక్షించి వాటి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో అజహార్, అమీర్ ఖాన్, గోపాల మిత్రులు మొండయ్య తో పాటు పలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడతాయి

**- జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



క్రీడలు మానసిక ఉల్లాసానికి మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా కాపాడుతాయని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. మంగళవారం 8వ కాలనీలోని అబ్దుల్ కలాం స్టేడియం లో సింగరేణి సంస్థ స్థాయి కబడ్డీ, బాల్ బాడ్మింటన్ పోటీలను ఆర్జీ-2 ఏరియా జిఎం బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పతాకాన్ని ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం వివిధ ఏరియాల నుంచి పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం జిఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా కాపాడుతాయని పేర్కొన్నారు. కంపెనీ స్థాయి పోటీలను ఆర్జీ-2 ఏరియా లో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఈ పోటీలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ (డిజిఎం), స్పోర్ట్స్ చీఫ్ కో-ఆర్డినేటర్ పి.అరవింద్ రావు, ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఐఈడీ డిజిఎం చంద్రశేఖర్, వర్క్ షాప్ డిజిఎం రాంరెడ్డి, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణాధికారి సంతోష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ & ఆర్జీ-2 ఏరియా స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ ఎస్. సాధన్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, కోరుట్ల రూరల్**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిన్నమేట్‌పల్లి, మోహన్‌రావుపేట గ్రామా లలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అద్యక్షులు, బండి భూమయ్య ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, శ్రీ బోలిశెట్టి రాజేంధర్ డైరెక్టర్లు, రైతులు, గ్రామ ప్రజలు సిఈఓ, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ సింగర్‌ను సత్కరించిన మాజీ మంత్రి

**సూర్య, జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు, సింగర్ బత్తిని రాజా గౌడ్ మంగళవారం నాడు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిశారు. స్వతహాగా గల్ఫ్ కార్మికుడు, సింగర్, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్‌కు యూఏఈ అధ్య క్షుడిగా ఉన్నారు. గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం తన వంతు బాధ్యతగా అక్కడి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్న బత్తిని రాజా గౌడ్ ఇటీవల దుబాయ్ వేదికగా మా గల్ఫ్ సంస్థ నిర్వహించిన కార్మిక గీతాలపన అనే కార్యక్రమంలో పాల్గొని కార్మికుల కష్టాలపై గీతాన్ని ఆలపించగా రాజ గౌడుకు థర్డ్ సింగర్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ప్రముఖ సినీ గాయకుడు ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా రాజ గౌడ్ స్వీకరించారు. ఇటీవల స్వగ్రామానికి వచ్చిన రాజ గౌడ్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో కలిసి తనకు దక్కిన అవార్డు గురించి వివరించగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి రాజ గౌడ్‌ను సన్మానించి సత్కరించారు.